ప్రజాశక్తి

మంగళవారం 9 మే 2023 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా



తోట్లవల్లూరు మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, ప్రత్యేకాధికారి లక్ష్మీషా

వర్షం బాధిత రైతులను ఆదుకుంటాం

దెబ్బతిన్న పంటల పరిశీలనలో కలెక్టర్ రాజాబాబు, ప్రత్యేకాధికారి లక్ష్మీషా

ప్రజాశక్తి - తోట్లవల్లూరు : పంట నష్టపోయి ఇబ్బందుల్లో ఉన్న ప్రతి రైతునూ అన్ని విధాలా ఆదుకుంటామని, పంట కొనుగోలుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రైతులకు హామీ ఇచ్చారు. సోమవారం కలెక్టర్ రాజాబాబు, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ (మిగతా 6లో)

బందరులో గనులశాఖ కార్యాలయం

నందిగామ ఎడి కార్యాలయం తరలింపు **డిఎంజిఒగా ఆర్ ప్రతాప్‌రెడ్డి**

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గనులు, భూగర్భశాఖ (డిస్ట్రిక్ట్ మైన్స్ అండ్ జియోలజీ ఆఫీస్) కార్యాలయ పునర్విభజన పూర్తయింది. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలోని కార్యాలయాన్ని తాజాగా మచిలీపట్నం తరలించారు. దీంతో జిల్లాల పునర్విభజన జరిగిన ఏడాది తర్వాత గనులశాఖ కార్యాలయాన్ని కృష్ణాజిల్లా మచిలీపట్నం న్యూ హౌసింగ్ బోర్డు అద్దె భవనంలోని నూతన కార్యాలయంలో ఈశాఖ కార్యకలాపాలు మొదలయ్యాయి. విజయవాడ రాష్ట్ర కార్యాలయంలో పనిచేస్తున్న ఆర్ ప్రతాప్‌రెడ్డిని జిల్లా మైన్స్ అండ్ జియాలజిస్టు ఆఫీసర్‌గా (డిఎంజిఓ) ప్రభుత్వం నియమించింది. దీంతో ఆయన ఇక్కడ బాధ్యతలు స్వీకరించారు. నందిగామ నుంచి ఇక్కడికి వచ్చిన అసిస్టెంట్ జియాలజిస్టు కొండారెడ్డి, రాయల్టీ ఇన్‌స్పెక్టర్ వి.శివపార్వతి, సూపరింటెండెంట్ కె.వి.రామకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్.శంకర్ తదితరులు మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన కార్యాలయంలో విధులకు హాజరయ్యారు. నందిగామ కార్యాలయ సామాగ్రి, విజయవాడ కార్యాలయంలోని నూతన కృష్ణాజిల్లాకు సంబంధించిన ఫైల్స్‌ను మచిలీపట్నం తీసుకు వచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఈ కార్యాలయం పరిధిలోకి వస్తాయి. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో ఇసుక క్వారీలు, సముద్రతీర ప్రాంతంలో బీచ్ శాండ్, గన్నవరంలో కంకర, రబ్బీసు క్వారీలు అధికంగా ఉన్నాయి. వీటికి సంబంధించి తాత్కాలిక పర్మిట్లకు డిఎంజిఒ అనుమతి తప్పనిసరి. మట్టి తరలింపునకు సైతం ఈశాఖ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.

మైనింగ్ మాఫియా

జిల్లాల పునర్విభజన తర్వాత గనులశాఖ ఎన్‌టిఆర్ జిల్లాకే పరిమితమైంది. విజయవాడలో డిప్యూటీ డైరెక్టర్ (డిడి), అసిస్టెంట్ డైరెక్టర్ (ఎడి), నందిగామలో మరో ఎడి కార్యాలయం కేంద్రగానే గనుల శాఖ కార్యకలాపాలు సాగాయి. దీంతో కృష్ణాజిల్లాలో సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. కంకర క్వారీ, ఇసుక, బుసక, మట్టి మాఫియా విజృంభించింది. పెద్దఎత్తున కంకర, ఇసుక, బుసక, మట్టి తరలిపోతోంది. తాజాగా కృష్ణాజిల్లాలో మైనింగ్ కార్యాలయం ఏర్పాటు చేయడంతో వీటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.



మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన కృష్ణాజిల్లా మైనింగ్ కార్యాలయం

అక్రమార్కులపై చర్యలు

ఆర్ ప్రతాప్‌రెడ్డి, డిఎంజిఒ



జిల్లా వ్యాప్తంగా పర్యటించి పరిస్థితులపై అవగాహన చేసుకుంటా. ఏ ప్రాంతాల్లో ఇసుక, మట్టి అక్రమ రవాణా జరుగుతోందో గుర్తిస్తా. ప్రభుత్వ నిబంధనలను కాదని అక్రమంగా తరలించే వారిపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం.



అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, జెసి సంపత్‌కుమార్, డిఆర్‌ఓ మోహన్‌కుమార్

సమస్యలకు పరిష్కారం చూపండి

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రజల నుండి స్వీకరించిన అర్జీలపై సంబంధిత అధికారులు సానుకూల దృక్పథంతో స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు అన్నారు. విజయవాడలోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, డిఆర్‌వో కె.మోహన్‌కుమార్ అర్జీదారుల నుండి 120 వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వస్తున్న అర్జీలపై సానుకూలంగా స్పందించిన్నప్పుడే పరిష్కారం మార్గం లభిస్తుందన్నారు. అప్పుడే అర్జీదారుడు స్పందనపై పెట్టుకున్న నమ్మకం నేరవేరుతుందన్నారు. స్పందన కార్యక్రమంలో 120 అర్జీల నమోదయ్యాయి వీటిలో అత్యధికంగా రెవెన్యూ 37, పోలీస్ 21, యంఏయుడి 12, పంచాయతీరాజ్ 6, ఉపాధి కల్పన 4, సహకార శాఖ 4, గృహ నిర్మాణం 3, ఏపిఆర్‌టిసి 3, బ్యాంకులకు (మిగతా 6లో)

విఎంసి కంటితుడుపు చర్యలు

ఓపెన్ డ్రైన్లపై బ్యారికేడ్లు ఏర్పాటు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

విజయవాడ నగరంలో డ్రైనేజీ నిర్వహణపై ఉదాసీనంగా వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తడంతో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ యంత్రాంగం కంటితుడుపు చర్యలకు ఉపక్రమించింది. నగర ప్రజల ఆగ్రహ ఆవేశాలను కొంత మేరకైనా తగ్గించాలనే ఉద్దేశంతో ఓపెన్ డ్రెయిన్లపై రేకులు వంటి వాటితో మూసి వేసేందుకు తాత్కాలిక చర్యలు చేపట్టాలని భావిస్తున్నారు. అందులో భాగంగా డ్రెయిన్‌లలో పడిపోయి మరణాలు జరగకుండా నివారించేందుకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటితో పాటు నగరంలో ఎక్కడెక్కడ పెద్ద స్థాయిలో ఓపెన్ డ్రైన్‌లు ఉన్నాయి అనే దానిపై ఆరా తీస్తున్నారు. విజయవాడ గురునానక్ కాలనీలో గత శుక్రవారం ఐదేళ్ల బాలుడు ప్రమాదవశాత్తు ఓపెన్ డ్రైన్‌లో మునిగి మతి చెందడంతో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (విఎంసి) నగరంలో ఓపెన్ డ్రైన్ల సమస్యపై దృష్టి సారించింది. ఇక ప్రమాదాలు జరగకుండా కీలక ప్రాంతాలను గుర్తించి బారికేడ్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు అధికారులు చెబుతున్నారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ దాడులు

రూ.5.23 లక్షల జరిమానా

ప్రజాశక్తి - ఉంగుటూరు (గన్నవరం) : ఉంగుటూరు మండలం తేలప్రోలు సెక్షన్‌లో విద్యుత్ వినియోగదారుల గహాలు, వాణిజ్య సముదాయాలపై విద్యుత్ శాఖ విజిలెన్సు అధికారులు సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విజిలెన్స్ ఇఇ కూన వెంకటేశ్వర్లు (విజయవాడ) టి.రామకష్ణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ గుడివాడ ఆధ్వర్యంలో అధికారులు 51 బందాలుగా ఏర్పడి 3359 గహ సర్వీసులు, 126 వాణిజ్య సముదాయాల సర్వీసులు, ఇతర సర్వీసులు 10 తనిఖీ చేశారు. వీటిలో 165 సర్వీసులకు అదనపులోడు 228 కెడబ్ల్యు మొత్తానికి రూ.5,06,400 జరిమానాగా విధించారు. మీటర్ ఉన్నా ఓ వినియోగదారుడు విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్నట్లు గుర్తించి రూ.15 వేల జరిమానా విధించారు. విద్యుత్ అనుమతించిన క్యాటగిరా కాకుండా వేరే క్యాటగిరిలో వాడుతున్న ఒక వినియోగదారుడిపై రూ.2 ంవేత జరిమానా విధించారు. ఎక్కడైనా విద్యుత్ చౌర్యం జరిగితే 9440812362, 9440812363, 8331014951 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీల్లో గుడివాడ డివిజన్‌లోని నలుగురు డిఇఇలు, 15 మంది ఎఇలు, 27 మంది లైన్‌ఇన్స్పెక్టర్లు, లైన్‌మన్లు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థి సుమన్‌కు మేయర్ సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ : 10వ తరగతిలో ఎన్టీఆర్ జిల్లాలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి సోమవారం సత్కరించి అభినందించారు. నగరపాలక సంస్థ ఎకెటిపిఎంసిహెచ్ ఉన్నత పాఠశాల విద్యార్థి నందెపు జోయెల్ సుమన్ టెన్త్ పరీక్షలో



అత్యధికంగా 590 మార్కులు పొందాడు. తన తల్లితండ్రులతో నగరపాలక సంస్థ మేయర్ చాంబర్‌కు వచ్చి మేయర్ (మిగతా 6లో)

పుస్తక పఠనమే మేధోశక్తికి దిక్సూచి

- విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించేది పుస్తకమే
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ : పుస్తక పఠనం, సృజనాత్మక కళల ద్వారా విద్యార్థులు విజ్ఞానాన్ని, మేదోశక్తిని పెంపొందించుకోగలుగుతారని ఇందుకు వేసవి విజ్ఞాన శిబిరాలు ఎంతో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జిల్లా పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఠాగూర్ మెమోరియల్ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం సృజనాత్మక కళలు విద్యార్థులలో మేదోశక్తిని పెంచేందుకు దోహదపడతాయన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చి ఇంటర్‌నెట్ యాప్‌ల ద్వారా సెల్‌ఫోన్‌లలో విజ్ఞానం అందుబాటులో లభ్యం అవుతున్నప్పటికి పుస్తక పఠనం అందించే విజ్ఞానం ఎంతో నైపుణ్యాన్ని ఇస్తుందన్నారు. ప్రజలకు అవసరమైన విజ్ఞానాన్ని అందించేందుకు ప్రభుత్వం ఇప్పటికి గ్రంథాలయాల నిర్వహణకు అవసరమైన నిధులను మంజూరు చేస్తుందన్నారు. గ్రంథాలయాలునేటికి సజీవంగా నిలిపేందుకు పఠనా శక్తిగల పాఠకులు ఉండటమే కారణమన్నారు. పుస్తకాన్ని చదివి విజ్ఞానం పొందడంలో కలిగే ఆనందం చెప్పనలవి కాదన్నారు. సుదీర్ఘ వేసవి విరామ సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునేందుకు వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, నృత్యం, చిత్రలేఖనం, సంగీతం, కథలు చెప్పడం వినడం వంటి అంశాలలో విద్యార్థులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి విజ్ఞానాన్ని అందించేందుకు జూన్ 11వ తేది వరకు నిర్వహించే వేసవి శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డిల్లీరావు విద్యార్థులు, తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ టి.జమల పుర్ణమ్మ, కార్యదర్శి వి. రవికుమార్, లైబ్రేరియన్ కె.రమాదేవి, లయోలా కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ గుమ్మా సాంబశివరావు, ఆల్ ఇండియా రెడియో రిటైర్డ్ అధికారి వింజమూరి కృష్ణకుమారి, సంగీత ఉపాధ్యాయురాలు యం దివ్యమాధవి, పద్య శ్లోకాల గాయకురాలు టి సునీత, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన వేసవి విజ్ఞాన శిబిరం (సమ్మర్ క్యాంపు) ను నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం ప్రారంభించారు . ముందుగా గ్రంథాలయాన్ని పరిశీలించి, సమ్మర్ క్యాంపు పనితీరు- ఏర్పాట్ల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రతి మనిషికి విజ్ఞానం అందించే దేవాలయాలని, సామాన్య మధ్యతరగతి ప్రజలకు లైబ్రరీలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, కో ఆప్షన్ సభ్యులు దాసు, లైబ్రరీయన్ మస్తాన్ వలీ, ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గంపలగూడెం :** మండలంలోని పెనుగొలనులో గల గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభమైంది. మండల విద్యాశాఖ అధికారి బి సోమశేఖర్ నాయక్ శిబిరాన్ని ప్రారంభించి, సంబంధిత బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పది పరీక్షల్లో 500 కు పైగా మార్కులు వచ్చిన విద్యార్థులను జ్ఞాపకాలతో సత్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రంథాల ఇంచార్జ్ జ్యోతిర్మై, ఆ పాఠశాల హెచ్‌ఎం డి చంద్రం, ఉపాధ్యాయులు ఆనె కోటేశ్వరరావు, తదితరులు ఉన్నారు. **ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరు ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు ఉచితవేసవి శిక్షణ తరగతులను నగర పంచాయతీ చైర్ పర్సన్ గత్తం కస్తూరి భాయి, ఎంపి డిఓ నాగేశ్వరరావు, నగరపాలక పంచా యతీ ఛైర్పర్సన్ జి.కస్తూరి బాయి, తె లుగుభాషా వికాససమితి అధ్యక్షులు తోట ఉమా మహేశ్వరరావు సోమవా రం ప్రారంభించారు. గ్రంథాల ఉద్యమ పితామ హులు అయ్యంకి వెంకటరమ ణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భం గా విద్యార్థులకు పుస్తక పఠనం, ఉచిత వేసవి శిక్షణ తరగతుల గురించి వివ రించారు. ఈఅవకాశాన్ని సద్వినియో గం చేసుకుని సెల్ ఫోన్లకు, టివిలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం గ్రంథ పాలకురాలు విద్యార్థులతో కథలు, పద్యాలు చెప్పించి, పాటలు పాడించారు. ఈకార్యక్రమంలో గ్రంథాల య సిబ్బంది, 35మంది విధ్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం :** పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానాన్ని సంపాదించవచ్చని రిటైర్డ్ ఎంఈఓ జెడ్ నాగిరెడ్డి అన్నారు.స్థానిక గ్రేడ్ 2 శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో గ్రంథాలయాల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.విద్యార్థిని, విద్యార్థులతో నీతి కథలు చదివించి, చెప్పించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ టి.వెంకటేశ్వరరావు సిబ్బంది,విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** వేసవి విజ్ఞాన శిబిరం కొండపల్లి పట్టణ శాఖ గ్రంథాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జనవిజ్ఞానవేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు అధ్యక్షతన వహించా రు. అతిధిగా హజరైన కొండపల్లి మాజీ సర్పంచ్ వెనిగళ్ళ అమ్మాజీ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానాభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్నాయన్నారు. వేసవి సందర్భంగా విద్యార్థులకు వినోదంతోపాటు విజ్ఞానం పెంపొందిం చడానికి వేసవి శిక్షణా ఎంతగానో ఉపయోగప డతాయన్నారు. గ్రంథాలయాధికారి డి చంద్రశేఖర్ మాట్లాడుతూ వేసవి విజ్ఞాన శిబిరాన్ని ఈనెల 8 నుండి జూన్ 11 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో కథలు వినడం పుస్తక పఠనం పుస్తక సమీక్షలు చిత్రలేఖనం పేపర్ ఆర్ట్ వంటి సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయులు జి అచ్యుతరావు పిఆర్ బాలకృష్ణారావు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు


ఇబ్రహీంపట్నంలో....

సైడు డ్రైన్లో పడి మహిళ మృతి

ప్రజాశక్తి - భవానీపురం : ఓ మహిళ సోమవారం ఉదయం 5 గంటల సమయంలో వాకింగ్ వెళ్ళి ప్రమాదవశాత్తూ సైడు డ్రైనులో పడి మృతిచెందిన సంఘటనపై భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గట్టువెనుక ప్రాంతంలోని ఏకలవ్యనగర్‌లో దేవిరెడ్డి కొండా రెడ్డి, భార్య రాజేశ్వరితో కలిసి నివాసం వుంటున్నారు. భార్య రాజేశ్వరికి మూడు నెలల నుండి స్పైనల్ కార్డ్ ప్రాబ్లంతో చికిత్స పొందుతోంది. ఆమెకి వాకింగ్ అలవాటు ఉండటంతో సోమవారం సుమారు 5.00 గంటల సమయంలో ఇంట్లో నుండి వాకింగ్‌కి వెళ్ళి ప్రమాదవశాత్తు జోజినగర్‌లోని కరెంటు ఆఫీసు వద్ద గల సైడు డ్రైన్‌లో పడి మృతిచెందింది. ఎంతకూ ఇంటికి రాకపోయేసరికి భర్త దేవిరెడ్డి కొండా రెడ్డి వెతుకుతుండగా ఆమె కరెంటు ఆఫీస్ ప్రక్కన డ్రైనేజీలో పడి చనిపోయి కనిపించింది. విఎంసి వారు రోడ్లు ఊడ్చుకుంటుండగా డ్రైన్‌లో చేతులు కనబడటంతో వెళ్ళి కరంటె ఆఫీసులో వారిని పిలువగా అప్పటికే ఆమె చనిపోయి ఉంది. డ్రైనేజీలో ప్రమాదవశాత్తు పడి ఊపిరాడక చనిపోయి ఉంటుందని భర్త కొండా రెడ్డి భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు దుర్మరణం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం హైదరాబాద్ నుండి గుంటుపల్లి వెళుతున్న డిసి2సిఏటి4499 నెంబర్ గల బెంజ్‌కార్ కార్ మూలపాడు సెంటర్‌కి వచ్చేసరికి మూలపాడు నుండి త్రిలోచనాపురం వైపు నడుచుకుంటూ రోడ్డు క్రాస్ అవుతున్న గంజి వెంకటేశ్వర్లు(70) ను డీకొట్టగా వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు.

గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : వన్‌టౌన్ శివాలయం రోడ్డులో ఓ గుర్తు తెలియని మహిళ మృతదేహం పడివున్న సంఘటనపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్లలో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు 50-55 సంవత్సరాల వయస్సు గల ఓ మహిళ నలుపు రంగు జాకెట్, కాషాయరంగు పూల డిజైన్ చీర ధరించి, సుమారు ఐదు అడుగుల ఎత్తు కలిగి వుంది. ఆమె తూలుతూ చడుకుకుంటూ వచ్చి వన్‌టౌన్‌లోని శివాలయం రోడ్డులో పడిపోయి చనిపోయింది. అయితే ఆమె ఫిట్స్ వ్యాధి వలన లేదా పక్షపాతమా, గుండె జబ్బు వలన చనిపోయి వుండవచ్చుని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదుచేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

జ్యూయలరీ దుకాణంలో చోరీ

ప్రజాశక్తి -నందిగామ : బంగారం కొనుగోలు చేయడానికి వచ్చిన ఇద్దరు కిలాడీ లేడీలు చాకచక్యంగా నగలు దొంగతనం చేసి పరారైన ఘటన నందిగామలో చోటు చేసుకుంది. నందిగామ పట్టణంలోని మెయిన్ రోడ్డులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకును ఆనుకొని ఉన్న లక్ష్మీ నరసింహ జ్యూయలరీ దుకాణంలో పాత బంగారం మార్పిడి పేరుతో సుమారు 40 గ్రాముల బంగారాన్ని కిలాడి లేడీలు ఎత్తుకెళ్లారు.పాత బంగారం పేరిట గిల్ట్ నగలను యధాస్థానంలో ఉంచి అసలైన బంగారాన్ని అపహరణ చేశారు.మోసపోయినట్లు గ్రహించిన లక్ష్మీ నరసింహ జ్యూయలరీ యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 51వ డివిజన్‌లో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని స్థానిక కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలిరోజు మజ్జిగతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మరుపిళ్ళ రాజేష్ మాట్లాడుతూ వేసవికాలంలో పాదచారులకు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసి తొలి రోజు మజ్జిగ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత శివాలయం మాజీ ధర్మకర్త పణుకు ఫణీంద్ర, దల్లి శ్రీనివాస్, మొక్క శ్రీను, స్థానిక వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి -నందిగామ : వైసిపి పాలనలో నాలుగేళ్లుగా రైతులకు ఒక్కపంటా కలిసి రాలేదని అని మాజీ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు విమర్శించారు. సోమవారం నందిగామ మండలం లింగాలపాడు లోనీ దెబ్బతిన్న పంటలను మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి దెబ్బతిన్న పంట పొలాలలో దేవినేని ఉమామహేశ్వర రావు పరిశీలించారు. వైసిపి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు గోదావరి జిల్లా లలో పర్యటించి ప్రభుత్వాన్ని నిలదీసే వరకు గోనె సంచులు, పట్టాలు కూడా ఇవ్వలేదన్నారు. నాలుగేళ్లుగా ధరల స్థిరీకరణ నిధి మూడు వేల కోట్లు, ప్రకతి వైపరీత్యాల నిధి 4 వేల కోట్లు ఎవరి జేబుల్లోకి వెళ్లాయవెళ్లాయని అని ప్రశ్నించారు. 16 జిల్లాలలో లక్షలాది ఎకరాల్లో పంట దెబ్బతిం ప్రభుత్వం తక్షణమే తడిసిన మొక్కజొన్న, ధాన్యం సహా దెబ్బతిన్న అన్ని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



నేత్రపర్వంగా ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-వత్సవాయి : వత్సవాయి మండలం చిట్యాల గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ద్వాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు కనులపండుగా జరుగుతున్నాయి. సోమవారం ఉదయం అష్టబంధన సంప్రోక్షణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆధ్యాత్మిక వాతావ రణంలో జరిగిన మహా పూర్ణాహుతి కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డి, రాష్ట్రప్రభుత్వవిప్,జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ సామినేని ఉదయభాను వారి సతీమణి విమలభాను, మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్, ఆలయ నిర్మాణ ధర్మకర్తమారెళ్ళ పుల్లారెడ్డి వారిసోదరులు, ఆంధ్రప్రదేశ్, బేవరేజస్, కార్పొరేషన్ ఎండి వాసుదేవరెడ్డి, మారెళ్ళఅమ్మిరెడ్డి సత్యనారా యణరెడ్డి స్మారక ట్రస్ట్ చైర్మన్ మారెళ్ళ విజయనరసింహారెడ్డి పాల్గొని వేద పండితుల ఆశీర్వచనాలు స్వీకరించారు.

టెన్త్ పరీక్షల్లో హిందూ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నిబద్ధత, నిర్దిష్ట ప్రణాళిక కలిగిన ఉపాధ్యాయులతో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించగలిగామని ఎస్‌కేపివివి హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు చెప్పారు. ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో నగర పశ్చిమ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక మార్కులు తమ పాఠశాలకే వచ్చాయని ఆయన చెప్పారు. తమ పాఠశాల విద్యార్థి సి. అశోక్ కుమార్ 572/600 సాధించారని, ఆదిత్య 570/600లు, డి. మణికంఠ 562/600లు, కే యస్వంత్ 567/600లు సాధించినట్లు ఆయన తెలిపారు. మొత్తం మీద 11 మంది విద్యార్థులకు 500పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులతో విజయం సాధించిన విద్యార్థులకు అభినందన సభా కార్యక్రమాన్ని సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కార్యదర్శి కేఎల్ వి మోహన్‌రావు పాల్గొని విద్యార్థులను సన్మానించారు.

వెల్వడంలో కుటుంబ ఆరోగ్య సర్వే

ప్రజాశక్తి-మైలవరం : మండలంలోని వెల్వడం గ్రామంలో సోమవారం సిగ్మా రీసెర్చ్ ఏజెన్సీ వారు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రారంభించారు. ఇనిస్ట్యూట్యూట్ ఆఫ్ పాపులేషన్ సర్వే సంస్థ సర్వే బందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీదిరి దేముడు, శ్రీనివాస్ మాట్లాడుతూ నిర్దేశించిన కుటుంబాలను సర్వే చేసి ఆరోగ్య విషయాలను నమోదు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ముగ్గురు సభ్యుల బందంతో చేపట్టామని, వివరాలను ఐఐపిఎస్ కు నివేదిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మరాజు, ఎంపీపీ రత్నబాబు, సిహెచ్వోలు పాల్గొన్నారు.

దామోదరం సంజీవయ్యకు నివాళి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవ య్య వర్ధంతి సందర్భంగా విజయ వాడ పశ్చిమ నియోజవర్గం జనసేన పార్టీ 47వ డివిజన్ కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాలతో నివాళులు అర్పించారు. జనసైని కులు గౌరీశంకర్, పొట్నూరి శంకర్, కర్ని బాబ్జి, సాంబశివరావు పాల్గొన్నారు.

నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

పమిడిముక్కల ఎంఇఒ శ్రీనివాసులు

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాడు-నేడు పథకం ద్వారా వివిధ దశల్లో ప్రభుత్వ పాఠశాలలను సర్వాంగ సుందరంగా అన్ని మౌలిక వసతులు కల్పించటం ద్వారా తీర్చుదిద్దుతున్నారని పమిడిముక్కల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు



పనులను పరిశీలిస్తున్న ఎంఇఒ శ్రీనివాసులు

తెలిపారు. పమిడిముక్కల మండలంలోని కపిలేశ్వరపురం ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించటానికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జూన్‌లో పాఠశాలలు పున: ప్రారంభించే సమయానికే నాడు-నేడు పనులు పూర్తయ్యేలా కృషిచేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు సమకూరుతున్నాయన్నారు. మరుగుదొడ్లు, కిషన్ షెడ్లు ప్రత్యేకంగా నిర్మిస్తున్నామన్నారు. నాడు-నేడు రెండో దశ పనులపై ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు పర్యవేక్షిస్తూ ఫోటోలు ఆన్లైన్ చేయాలని కోరారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫాం దుస్తులు త్వరలోనే రాబోతున్నాయని వివరించారు.

ఘనంగా వరల్డ్ రెడ్‌క్రాస్ డే వేడుకలు

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో వరల్డ్ రెడ్ క్రాస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రెడ్ క్రాస్ కార్యాలయంలో వరల్డ్ రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు హెన్రీ డునాంట్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పట్టాభి రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పలువురు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అంతేకాక కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో యధావిధిగా వికలాంగులకు వీల్స్ చైర్ సేవలందించడంతో పాటు అర్జీదారులకు మజ్జిగ, బిస్కెట్లు ప్యాకెట్లు అందచేశారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం ప్రాంగణంలో డిఈఓ చేతులు మీదుగా కార్యాలయ సిబ్బంది అటెండర్స్, ఆయాలకు హైజిన్ కిట్స్ అందించారు. ఎస్విహెచ్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐఆర్ సిఎస్ కార్యదర్శి భవిరి శంకర్ నాథ్, ట్రేజరర్ రాం బాలాజీ, డా. తోట వీరేంద్రనాథ్, డా. హనుమంతయ్య, డా. కె వి శివ ప్రసాద్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** అవనిగడ్డలో ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ వంగర శేషగిరిరావు ఆధ్వర్యంలో అవనిగడ్డ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో ఉన్న రోగులకు సబ్బులు పేస్టులు, మాస్కులు అందజేశారు. రెడ్ క్రాస్ అధ్యక్షులు, తహశీల్దార్ రామకృష్ణ, వైద్యశాల సూపరింటెండెంట్ జై కుమార్ చేతుల మీదుగా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జీవితకాల సభ్యులు సింహాద్రి రామలింగేశ్వరరావు, తుంగల వెంకటగిరి, కోడూరు శ్రీనివాస్, శారద స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఆర్కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



రెడ్‌క్రాస్ వేడుకల్లో పాల్గొన్న ప్రతినిధులు

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు : కలెక్టర్

కలెక్టరేట్ (కృష్ణా) : లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు అందరూ కృషి చేయాలని, లింగ వివక్ష చూపే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అదికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ బంగ్లాలో పీసీ పీఎన్డీటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన), డిస్ట్రిక్ట్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ (డీఎల్ ఎంఎంఏఏ) జిల్లా స్థాయి కమిటీ పై వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, విద్యాశాఖ పోలీస్ అధికారులతో కలెక్టర్ పి.రాజాబాబు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిష్పత్తిలో అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షలు నిర్వహించేవారిపై చట్టపరమైన శిక్షలు అమలు చేయాలన్నారు.ప్రైవేట్ ఆస్పత్రుల్లో, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. ప్రైవేటు ఆస్ప త్రుల్లో డెలివరీ అయిన పిల్లల బర్త్ సర్టిఫికెట్ వారి తల్లిదండ్రులకు త్వరగా అందించేలా చూడాలన్నారు. జిల్లాలో ఆరోగ్యకరమైన లింగ నిష్పత్తిని తీసుకురావాలన్నారు. జిల్లాలో జరుగుతున్న అబార్షన్లపై ఎప్పటికప్పుడు వైద్యాధికారులు సమాచారాన్ని సేకరించాలన్నారు. బాల్య వివాహాలపై నిఘా ఉంచాలన్నారు. ఇందుకోసం మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం సమన్వయంతో పని చేయాలన్నారు. పీసీ పీఎన్డీటీ యాక్ట్ పై విద్యాశాఖ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇందులో భాగస్వామ్యులై పనిచేయాలని ఆయన వారికి సూచించారు. ఈ సమావేశంలో ఆరవ అదనపు జిల్లా జడ్జి ఎస్ చిన్నబాబు, జిల్లా ఎస్పీ పి. జాషువా, జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ జి. గీతా బాయ్, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీ కుమారి, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. రత్నగిరి, ఏవో సాంబిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేంద్ర, మానిటరింగ్ కన్సల్టెంట్ పీ మస్తానమ్మ , ఎన్జీవో కరెడ్ల సుశీల తదితరులు పాల్గొన్నారు.

సీటు కోసమే బుద్ధ ప్రసాద్ పాట్లు : సింహాద్రి

అవనిగడ్డ : వచ్చే ఎన్నికల్లో మండలి బుద్ధప్రసాద్‌కు సీటు ఇస్తారనే గ్యారంటీ లేదనీ, అందుకే తిరిగి అవనిగడ్డ అసెంబ్లీ సీటు దక్కించుకోవడం కోసమే ధర్నా డ్రామాలు ఆడుతున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు విమర్శించారు. సోమవారం టిడిపి పిలుపుమేరకు మోపిదేవి తాసిల్దార్ కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ మాజీ సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలనీ, పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ధర్నాపై ఎమ్మెల్యే రమేష్ బాబు స్పందించారు. వైసిపి కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దివిసీమలో పంటలు బాగా పండినప్పటికీ అకాల వర్షాల కారణంగా రైతులకు ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం సకాలంలో స్పందించి స్పెషల్ ఆఫీసర్ లక్ష్మి షాను పంపించి దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి వెళ్లారన్నారు. రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి ఓ వైపు కృషిచేస్తుంటే దీనిని కూడా రాజకీయాలకు వాడుకునేందుకు అధిష్టానం దృష్టిలో పడి తిరిగి టిడిపి సీటు దక్కించుకునేందుకు బుద్ధ ప్రసాద్ ధర్నాలు మొదలు పెట్టారన్నారు. ఉద్యమాలను అపహాస్యం చేయడం తప్ప బుద్ధ ప్రసాద్‌కు ఉద్యమాలు అంటే తెలుసా? అని ప్రశ్నించారు. వైసిపి కృష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల వ్యవసాయ విభాగం సమన్వయకర్త కడవకొల్లు నరసింహారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. టిడిపి నాయకులు పచ్చి అసత్యాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతి దేవి, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృద్వీరాజు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

రోటరీలో వైద్యసేవల విస్తరణ

ఉయ్యూరు : రోటరీ కమ్యూనిటీ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేత్ర, దంత, ముక్కు, చెవి, గొంతు వైద్యసేవలతో పాటు కార్పొరేట్ హాస్పిటళ్లకు ధీటుగా మరికొన్ని వైద్యసేవలు ప్రారంభిస్తున్నట్టు ట్రస్టు అధ్యక్షుడు జి.వెం కటేశ్వరరావు తెలిపారు. రోటరీ కంటి వైద్యశాల ఆవరణలో సోమవారం విలేకరుల సమావేశంలో నూతనంగా అందిచనున్న జనరల్ మె డిసిన్, షుగర్, బీపీ, థైరాయిడ్ వం టి వైద్యసేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు ప్రకటించారు. 35 సంవత్సరాల క్రితం పోలియో హాస్పిటల్గా సేవా ప్రస్థానం ప్రారంభించబడి అంచెలంచెలుగా ఎదుగుతూ దేశంలో అత్యంత అనుభవం గడించిన సేవా సంస్థగా ఏర్పడి కంటి, దంత, చెవి, ముక్కు, గొంతు విభాగాలలో విస్తతమైన సేవ లందిస్తుందన్నారు. అమెరికాలో ఉన్న దాత శారద కోటి రూపాయల విరాళంతో నేత్ర విభాగానికి సంబందించి రెటీనా శస్త్రచికిత్సకు అధునాతన వైద్యపరికరాలు ఏర్పాటు చేశామని వివరించారు. జనరల్ మెడిసిన్కు సంబంధించి డాక్టర్ రవికుమార్ నూతనంగా పలు వ్యాధులకు చికిత్స అందిస్తారని తెలిపారు. రానున్న కాలం వైద్యసేవల విస్తరణ లో భాగంగా డయాగ్నిస్టిక్ సెంటర్ ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించామన, ఆర్థోపెడిక్ విభాగ సేవలందిచడానికి ట్రస్టు యాజమాన్యం సిద్ధమవుతుందని మరింత మంది దాతలు ముందుకు వచ్చి సేవాకార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని కోరారు. ట్రస్టు కార్యదర్శి సీకే వసంతరావు, డాక్టర్ రవికుమార్, శ్రావని, ట్రస్టు సభ్యులు పున్నారావు, ఎ స్వి కష్ణారావు, బాలసుబ్రమణ్యం, రోటరీక్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంపిఎ ఫోర్త్ సెమ్ థియరీ పరీక్ష

మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠంలో ఎంపిఎ విద్యార్థులకు నాల్గో సెమిస్టర్ థియరీ పరీక్ష సోమవారం ఉదయం జరిగింది. విద్యార్థులు రస పరిశీలన అంశంలో పరీక్ష రాశారు. 18 మంది విద్యార్థిని విద్యార్థులు థియరీ పరీక్షకు హాజరయ్యారు. డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి చీఫ్ ఎగ్జామినర్‌గా వై.శ్రీనివాసులు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఫోర్త్ సెమిస్టర్ విద్యార్థులకు మళ్లీ పదో తేదీన సంగీతం అంశంలో పరీక్షలు ఉన్నాయి.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

ఘంటసాల : ఘంటసాల గ్రామంలోని మల్లంపల్లి వెళ్లే రహదారిలో నివాసముంటున్న మహిళ విద్యుత్ షాక్ తో సోమవారం ఉదయం 6 గంటలకు మృతి చెందింది. సేకరించిన వివరాల మేరకు గ్రామంలో నివాసం ఉంటున్న ఆత్మకూరు రేఖ (34) ఇంటిలో మోటార్ పంపు పైపు ఊడిపోగా పైపు సరి చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే ఆమె మృతి చెందింది. ఆమెకు భర్త మధు, ఇద్దరు కుమారులు ఉన్నారు. విద్యుత్ షాక్‌తో మహిళ మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. పోలీసులు మృతదేహాన్ని సందర్శించి వివరాలు నమోదు చేసుకున్నారు.

దేవాంగ యూత్ ఆర్థిక సాయం

పెడన : దేవాంగ యూత్ సేవా సమితి కార్యక్రమాల్లో భాగంగా పెడన పట్టణంలోని బ్రహ్మపురం ప్రాంతంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటూ అనారోగ్యంతో బాధపడుతూ ఏ పని చేయలేని నిస్సాహాయ స్థితిలో ఉన్న వృద్ధులు ఉట్ల మల్లికార్జునరావు, పథ్వి సుబ్రహ్మణ్యంలకు ఒక్కొక్కరికి రూ.2500 నగదును అందజేశారు. దేవాంగ యూత్ సేవాసమితి సభ్యుడు పెళ్లి రోజు సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాంగ యూత్ సేవా సమితి సభ్యులు పుచ్చల సుబ్రమణ్యం, పింజల రవీంద్ర,ఉమ్మిటి దెండా, కటకం సుబ్బారావు, జక్కుల సుబ్బారావు, కుర్మా జగన్,బళ్ళ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరొట్టతో భూసారం పెంపు

మచిలీపట్నం రూరల్ : పచ్చిరొట్టను సాగు చేయడం వల్ల భూసారాన్ని పెంచొచ్చునని జిల్లా ఉప సంచాలకులు వై వి య స్ మనోహర్ రావు తెలిపారు.దీనివల్ల ఎలాంటి ఎరువులు వాడాలో తెలుస్తుందన్నారు. పచ్చి రొట్ట ఎరువుల ధరలు జీలుగ 10 కేజీలు రూ.395,జనుము 10 కేజీలు రూ.420,పిల్లిపెసర- 8 కేజీలు రూ.388 ధర ఉందని తెలిపారు. పచ్చి రొట్ట ఎరువుల వల్ల నేల గుల్ల బారుతుందన్నారు. అందువల్ల భూమిలో తేమశాతం నిలుపుకునే శక్తి పెరుగుతుందన్నారు. ఏడిఏ. మణిధర్, మచిలీపట్నం ఇన్చార్జ్ ఏడిఏ. జి వి శివప్రసాద్, పెడన, గూడూరు మండల వ్యవసాయ అధికారులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరపాలి

గన్నవరం : గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం సోమవారం గన్నవరం లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వద్రాణం హరిబాబు నాయుడు, గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు, విజయవాడ రూరల్ మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ,జిల్లా ,మండలాల నాయకులు పాల్గొన్నారు. ఇదేమి కర్మ మన రాష్ట్రానికి, ఓటర్స్ వెరిఫికేషన్ కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని,నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు.

మానవీయ విలువలను కాపాడాలి

కోడూరు : సమాజంలో ప్రతిఒక్కరూ మానవీయ విలువలను కాపాడేందుకు తమ వంతుగా కృషిచేయాలని నరసింహపురం ప్రార్థన మందిరం నిర్వాహకులు, ప్రముఖ వాక్యోపదేశకులు పాస్టర్ కరుణ్ కుమార్ అన్నారు. కోడూరు మండల పరిధిలోని నరసింహ పురం గ్రామంలోని జీవం గల దేవుని సంఘం ఆధ్వర్యంలో యేసు క్రీస్తు సువార్త మహాసభను నిర్వహించారు. ముఖ్య ప్రసంగికులుగా బ్రదర్ బి.ఆర్ సిరిల్ ఖాన్నా పాల్గొని మాట్లాడారు. సమాజంలో మానవ విలువలు తగ్గిపోకుండా కాపాడుకోవాలన్నారు. ప్రముఖ సంగీత వర్తమానికులు ఏఆర్ స్టీవెన్సన్ అద్భుతమైన గేయాలను ఆలపించారు. ఈ నిర్వాహకులు కోట కరుణ్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్ గ్రూపు చైర్మన్ తిరుపతి శ్రీనివాసరావు,మాదివాడ వెంకట కృష్ణ(క్రిస్టియనా), కోట ఏసుదాస్, పాస్టర్ ఉప్పాల యేసు రత్నం, పాస్టర్ లాబాన్, సంగీతరావు, పాస్టర్ ప్రదీప్, మండలి కిరణ్, చిన్నా, బ్రదర్ అరుణ్, సింగ్, పీటర్, షాలేమ్ రాజ్ ,పాస్టర్ కోట ప్రసాద్ పాల్గొన్నారు.

బాలుడి శవం వెలికితీసి పోస్ట్‌మార్టం

మొవ్వ : పదహారు నెలల క్రితం మృతి చెందిన తమ కుమారుని మరణ కారణాలపై విచారించాలని మృతుని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పూడ్చిపెట్టిన ఎనిమిదేళ్ళ వయస్సున్న బాలుడి మృతదేహాన్ని వెలికితీసి అక్కడికక్కడే శవపంచనామా నిర్వహించిన ఘటన సోమవారం జరిగింది. హృదయ విధారకమైన ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మొవ్వ మండలం కాజా గ్రామ శివారు మందపాలెంకు చెందిన కొక్కిలిగడ్డ రాజశేఖర్ కుమారుడు సతీష్ కుమార్ 2022, జనవరి 13న ఉదయం 11.30 గంటలకు తన ఇంటి ముందు రోడ్డుమీద ఆడుకుంటుండగా అప్పుడు వస్తున్న గాలి వానకు రోడ్డు ప్రక్కన ఉన్న తాటి చెట్టు విరిగి కరెంటు వైర్లు మీద పడటం వలన అప్పటికే ఒరిగి ఉన్న కరెంటు స్తంభం విరిగి బాలుడి తల మీద పడడంతో కరెంటు వైర్లు షాక్ తగిలి గాయాలతో అక్కడికక్కడే మరణించినట్లు చెప్పారు. ఆ సమయంలో తల్లిదండ్రులు మానసికంగా కృంగిపోయి ఉండడంతో బాలుడు మృతదేహాన్ని పూడ్చిపెట్టారు.

లారీ ఢీకొని మున్సిపల్ కార్మికుడు దుర్మరణం

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్, సిఐటియు నేతల ఆందోళన
- రూ.2 లక్షలు, ఇల్లు, భార్యకు పింఛన్ ఇచ్చేందుకు అధికారుల హామీ

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యానవన విభాగంలో పని చేస్తున్న పర్మినెంట్ కార్మికుడు తాడిశెట్టి ఏసురాజు (32) ను పనిలో ఉన్న సమయములోనే లారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కార్మికుల్లో తీవ్ర ఆందోళనకు గురి చేసింది. నగరంలోని గట్టెనుక రోటరీ నగర్‌కు చెందిన ఏసురాజు రోజువారీ పనిలో భాగంగా సోమవారం మధ్యాహ్నం రామవరప్పాడు రింగ్ వద్ద డివైడర్ మధ్యలో ఉన్న వేస్ట్‌ను తొలగించే పనిలో కార్మికులున్నారు. ఈ క్రమంలో వేస్ట్ తరలించే ట్రాలీపై ఉన్న ఏసురాజును వెనుకవైపు నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఢీకొట్టిన లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని లారీతో పాటు డ్రైవర్‌ను పోలీస్టేషన్‌కు పంపించారు. మృతి చెందిన కార్మికుడు ఏసురాజు ఎనిమిది సంవత్సరాల నుంచి పని చేస్తున్నాడు. ఇతనికి భార్య, 8, 5 సంవత్సరాల ఇద్దరు ఆడపిల్లలున్నారు. ఘటన తెలిసిన వెంటనే మునిసిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) నగరగౌరవాధ్యక్షులు దోనేపూడి కాశీనాద్, సిపిఎం ఫ్లోర్‌లీడర్, పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు, యూనియన్ నగర అధ్యక్షులు ఎస్ జ్యోతిబాస్, సిఐటియు తూర్పు సిటీ కార్యదర్శి ఎన్ కోటిబాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి కృష్ణ, ఉద్యానవన విభాగం అధికారి (ఎడిహెచ్) శ్రీనివాసరావు, సర్కిల్-3 జోనల్ కమిషనర్, కార్మికులు పెద్ద ఎత్తున ప్రభుత్వ వైద్యశాలకు చేరుకొని ఘటనకు దారితీసిన పరిస్తితులను అడిగి తెలుసుకున్నారు.

కార్మికుడి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి: కాశీనాథ్, బోయి సత్యబాబు డిమాండ్

విధుల్లో ఉండగా, లారీ ఢీకొని మృతి చెందిన ఏసురాజు కుటుంబాన్ని నగరపాలక సంస్థ అధికారులు, పాలకవర్గం అన్ని విధాలుగా ఆదుకోవాలని యూనియన్ గౌరవాధ్యక్షులు కాశీనాద్, సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు డిమాండ్ చేశారు. ఘటన చాలా దారుణంగా ఉందని, విధుల్లో ఉన్న మునిసిపల్ కార్మికుల ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని, వాహనాలు ఢీకొని తరుచూ కార్మి కులు మృత్యువాత పడుతున్నా, అధికారులు, పాలకవర్గం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రమాదాలకు గురికాకుండా ఉండటానికి వీలుగా ప్రత్యమ్నాయంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆందోళనతో దిగి వచ్చిన అధికారులు మృతి చెందిన ఏసురాజు కుటుంబానికి రెండు లక్షలు పరిహా రంతో పాటు అతని భార్యకు రూ.10 వేలచొప్పున ఫించన్, జెఎన్ఎన్‌యుఆర్ఎం స్కీమ్‌లో ఒక గృహాన్ని కేటాయించడం జరుగుతుందని నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హామీనిచ్చినట్లు నాయకులు వివరించారు.



మార్చురీ వద్ద నిరసన తెలుపుతున్న కాశీనాథ్ తదితర నాయకులు



డాక్టర్ వరుణ్ కార్డియాక్ సైన్సెస్‌లో ...

రోబోటిక్ కార్డియాక్ సర్జరీ, జీన్ థెరపీ చికిత్సలు

- ఘనంగా ప్రథమ వార్షికోత్సవ వేడుకలు
- వరుణ్ కార్డియాక్ సైన్సెస్ చైర్మన్ డాక్టర్ గుంటూరు వరుణ్



ప్రజాశక్తి - హెల్త్ యూనివర్శిటీ : నగరంలోని డాక్టర్ వరుణ్ కార్డియాక్ సైన్సెస్ నందు రోబోటిక్ కార్డియాక్ సర్జరీ, జీన్ థెరపీలతో పాటు అడ్వాన్స్‌డ్ ఫుల్ మౌత్ డెంటల్ ఇంప్లాంట్స్‌లను కూడా ప్రారంభించనున్నట్లు ప్రముఖ కార్డియో థొరాసిక్ సర్జన్ డాక్టర్ గుంటూరు వరుణ్ అన్నారు. డాక్టర్ వరుణ్ కార్డియాక్ సైన్సెస్ ప్రారంభించి సంవత్సరం పూర్త యిన సందర్భంగా బెంజిసర్కిల్ వద్ద గల హాస్పటల్ నందు సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అత్యవసర గుండె, ఊపిరితిత్తుల వైద్యం కోసం హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు పరుగులు పెట్టాల్సిన అవసరం లేదని అన్నాఉ. నగరంలోని తమ హాస్పటల్‌లోనే అన్ని వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. గుండె సంబంధ శస్త్ర చికిత్సలను సంప్రదాయక ఓపెన్ హార్ట్ పద్ధతిలోనే కాకుండా ' కీహెూల్ ', టావి (తొడ నుండి కవాట మార్పిడి) చికిత్సలను సైతం అంతర్జాతీయ ప్రమాణాలతో అందిస్తున్నామని తెలిపారు. అంత ర్జాతీయ స్థాయి ప్రమాణాలతో , అడ్వాన్స్ టెక్నాలజీతో కూడిన మాడ్యులర్ ఆపరేషణ్ థియేటర్స్, మాడ్యులర్ ఐసీయూలు, హైబ్రిడ్ క్యాథలాబ్, ఎక్మో మెషిన్‌లతో పాటు రాష్ట్రంలోనే మొదటి ఫిలిప్స్ ఇంట్రాసైట్ -5 ఐవస్ షిస్టమ్‌ను, కలిగిన ఏకైక ఆసుపత్రి అన్నారు.

ఆలయ భూముల వేలంపాట

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణం లోని శ్రీరామలిం గేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 10వ తేదీ బుధవారం ఉదయం 11 గంటలకు స్వామివారి ఆలయానికి చెందిన 231.05 సెంట్లకు టెండర్ కం కౌలు బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ధూళిపాళ్ల సుబ్రమణ్యం, ఆలయ అనువంశిక ధర్మకర్త వాసిరెడ్డి మురళి రాఘవ కుమారులు తెలిపారు. నందిగామ మండలం పెద్దవరం గ్రామ పరిధిలోని జగ్గయ్యపేట మండలం ముత్యాల శ్రీ భవాని ముక్తేశ్వర స్వామి ఆలయానికి చెందిన 29.41 సెంట్ల భూమికి కొమ్ముపాలెం గ్రామపంచాయతీ ఆవరణలో ఈనెల తొమ్మిదో తేదీ ఉదయం 11 గంటలకు కవులు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కె నాగరాజు తెలిపారు. కంచల గ్రామంలో ముత్యాలశ్రీ భవాని ముక్తేశ్వర స్వామి ఆలయానికి చెందిన11.17 సెంట్ల భూమికి ఈనెల 22వ తేదీ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు కం చల గ్రామాల్లోని శ్రీ కలడి కేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కౌలు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కె నాగరాజు తెలిపారు. దేవాదాయ శాఖ నిబంధనలు కనుగుణంగా ఆయా ఆలయాల భూముల కౌలు బహిరంగ వేళల్లో ఆసక్తి గల రైతులు పాల్గొనాలని ఆలయాల ఈవోలు కోరారు.

జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యుడు హబీబుల్లా జన్మదిన వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఎ వెలంపల్లి

ప్రజాశక్తి - భవానీపురం : ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులైన ఎం.డి. హబీబుల్లా జన్మదిన వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహి ంచారు. జన్మదినాన్ని పురస్క రించుకొని భవానీ పురంలో గల ఎన్టీఆర్ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా అధ్యక్షులు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సమక్షంలో కేక్ కట్ చేసి హబీబుల్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కొండపల్లి బుజ్జి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కొనకళ్ళ విద్యాధరరావు, వైసిపి నాయకులు ఎం.డి. చిచా తదితరులు పాల్గొని హబీబుల్లాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



మామిడి రైతులను ఆదుకోవాలని వినతి

విస్సన్నపేట : ఇటీవల కురిసిన అకాల వర్షానికి మామిడి పంట దెబ్బతిని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని ఆదుకోవాలని కోరుతూ విసన్నపేట తాసిల్దార్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒకవైపు మామిడికాయకు మంగు తెగులు వ్యాపించగా మరొక వైపు అకాల వర్షాలు రైతులను కుదేలు చేస్తున్నా యన్నారు. ప్రభుత్వం నుండి ప్రతి ఎకరానికి 25 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం రైతు సంఘం జిల్లా, మండల నాయకులు పులిబల్ల. ఏడుకొండలు మేకల జ్ఞానరత్నం, విస్సంపల్లి నాగరాజు, షేక్. హుస్సేన్, పసుపులేటి కోటేశ్వరరావు, దోనపూడి చిన్నబాబు , తిరుమల. వెంకటే శ్వరరావు, దమ్మలపాటి. సాంబశివరావు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన శింగంశెట్టి లక్ష్మీ మోహన్ రావు కు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన 1.70 లక్షల రూపాయల చెక్కును నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు సోమవారం అందజేశారు. ఇటీవల లక్ష్మి మోహన రావు అనారోగ్యానికి గురై వైద్యం చేయించుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. సోమవారం లబ్దిదారునికి ఎమ్మెల్యే చెక్క పంపిణీ చేశారు. వైస్ ఎంపిపిలు బండి మల్లిఖార్జన్, వెలుగులేటి మాధవి, సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, శింగంశెట్టి సురేష్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-కంచికచర్ల : గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లలో వాగులపై బ్రిడ్జి ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్లు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. కంచికచర్ల మండలం చెవిటికల్లు వద్ద లక్ష్మయ్య వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం 1.5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. సోమవారం నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెవిటికల్లు వద్ద లక్ష్మయ్య వాగు పై బ్రిడ్జి నిర్మాణం రెండు దశాబ్దాలు కలగా మిగిలిందన్నారు. గత ప్రభుత్వాలు హయాంలో ఈ బ్రిడ్జి నిర్మాణం ప్లతిపాదనలకే పరిమితమైందన్నారు. గత ఎన్నికల ముందు ఈ బ్రిడ్జి నిర్మాణానికి హామీ ఇచ్చామన్నారు అనుకున్నవిధంగానే ఈ బ్రిడ్జి నిర్మాణం ప్రాముఖ్యత పై ప్రభుత్వం దష్టికి పలుమార్లు తీసుకువెళ్ళామన్నారు.



దీంతో ప్రజల సౌకర్యార్థం ఈ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం 1.5 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బండి మల్లిఖార్జునరావు, వెలగలేటి మాధవి, సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి, జడ్పీటీసీ వేల్పుల ప్రశాంతి, వైసిపి నాయకులు చింతా రవి, బుడ్డి సత్యం పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలివ్వాలని వినతి



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణ శివారు అనసాగరం హైవే రోడ్డు పక్కన ముత్యాలమ్మ గుడి వెనక బజారు కంకర కట్ట చివర వీధిలో నివాసం ఉంటున్న 50 కుటుంబాల వరకు ఇళ్ల పట్టాలి ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నందిగామ తాసిల్దారు ఎస్ నరసింహారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ అనాసాగరం హైవే రోడ్డు పక్కన ముత్యాలమ్మ గుడి వెనుక బజారు ఉన్న కంకరకట్ట బజారులో వివిధ కులాలకు చెందిన 50 మంది ఇల్లు నిర్మించుకొని ఉంటున్నారని వారికి నందిగామ మున్సిపాలిటీ వారు ఇంటి పన్ను చెల్లిస్తున్నారని కొన్ని ఇళ్లల్లో మంచినీటి సౌకర్యం కూడా లేదని బోర్ పంపులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి త్రాగునీరు కల్పించాలని, అదేవిధంగా ఇళ్ల స్థలాలు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తాసిల్దార్ నరసింహారావు మాట్లాడుతూ అనాధ సాగరం కంకరకట్ట వీధిని తాను పరిశీలించి అర్హులైన వారికి ఇళ్ల పట్టాలు మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్ర మంలో సిపిఎం నందిగామ పట్టణ కమిటీ సభ్యులు సయ్యద్ ఖాసిం కర్రి వెంకటేశ్వరావు, అనాసారం గ్రామ స్తులు భేరేతుల రాములమ్మ, సత్యంబాబు, నాగమల్లి నాగేంద్ర ,బాలకష్ణ పలువురు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థుల తల్లిదండ్రులకు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : నిడమానూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు నగదు బహుమతులు, తల్లిదండ్రులకు సత్కార కార్యక్రమం సోమవారం జరిగింది. ప్రధమశ్రేణిలో ఉత్తీర్ణులైన వారిలో 10 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించారని పాఠశాల హెచ్. ఎం. రమణ తెలిపారు . షేక్ షకీరాబేగం (567), కెంబూరి దివ్య(553) ముల్లు ఇశ్వర్య (544), జోస్న భవాని (540), రంజిత్ కుమార్ (534), కష్ణ తేజస్వి (526), లావణ్య (512), ఫీబే (506) కుసుమామత (505), రూపవతి (505) మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్య క్రమంలో ఎన్టీఆర్ జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ బి . సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనీ, తల్లిదండ్రులు పిల్లల అభిరుచికి అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తే జీవితంలో ఉన్నతస్థానాలకు చేరుకుంటారని సూచించారు .అత్యుత్తమ ప్రతిభ కనపరచిన వారికి నగదు బహుమ తులను పాఠశాలలో ఉపాధ్యాయులు నిమ్మగడ్డి శేఖర్ బహూకరించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల హె చ్. ఎం.రమణ, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు, అహ్మణీ సుల్తానా, ఆంగాధరరావు, ఎండి ఆలీ, ఎం.ఆనందరావు, స్టాఫ్ సెక్రెటరీ కె.రామేష్ బాయి తదితరులు పాల్గొన్నారు.



వ్యాధుల నివారణపై అవగాహన అవసరం

గోడపత్రికల ఆవిష్కరణలో కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రమాదకర డెంగ్యూ వ్యాధి నివారణకు జిల్లాలో విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపర్చాలని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పి.రాజబాబు, జెసి అపరాజితసింగ్ తదితరులు

ఉదయం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో జాతీయ డెంగ్యూ దినోత్సవం ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహిస్తామన్నారు. గ్రామ సచివాలయాల స్థాయిల్లో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో సజావుగా నిర్వహించాలన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ర్యాలీలు, సమావేశాలు, అవగాహన శిబిరాలు పెద్ద ఎత్తున నిర్వహించాలన్నారు. సామాజిక మాధ్యమాలు ప్రింటు ఎలక్ట్రానిక్ మీడియాతో పాటు మైకుల ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. గ్రామాల్లో మురికి కాలువల్లో పూడికలు తీసి నీరు పారేటట్లు చూడాలన్నారు. అన్ని వీధుల్లో బ్లీచింగ్ చేయాలన్నారు. దోమల మందు పొగ వదలాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్, దోమల మందు కాలువల్లో వేయాలని క్రమం తప్పకుండా పారిశుధ్యం నిర్వహించాలన్నారు. తాగునీటి పైపులైన్లు లీకేజీ కాకుండా చూడాలన్నారు. మంచినీటి కుళాయిలు వద్ద ఈడిస్ దోమ వృద్ధి చెందకుండా ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రైవేట్ ప్రయోగశాలలు తప్పుడు వైద్య పరీక్షల నివేదికలు ఇవ్వకుండా చూడాలని ఎట్టి పరిస్థితులలో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడరాదని ఎవరైనా తప్పుడు నివేదికలు ఇస్తే వారిపై అపరాధ రుసుం వసూలు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అన్ని గ్రామాల్లో ప్రతి శుక్రవారం ఇంట్లో సామాగ్రి వంటపాత్రలు ఆరబెట్టుకునే విధంగా డ్రైడేను పాటించాలని సూచించారు. కీటకాల ద్వారా మంచినీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల గురించి ప్రతి పాఠశాలలో కొంతసేపు విద్యార్థులకు అవగాహన కల్గించాలన్నారు. డెంగ్యూ వ్యాధి సోకిన వారికి చికిత్స అందించేందుకు అన్ని వైద్యశాలలు ఏర్పాటు చేయాలన్నారు. వారానికి రెండు గ్రామాల చొప్పున లార్వల్ సర్వే నిర్వహించి అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కీటక జనిత వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ రకాల కరపత్రాలు హోల్డర్లు, స్టిక్కర్లు గోడపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ రెడ్డి, ఆర్డీవో ఐ.కిషోర్, డిఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

స్పందన అర్జీదారుల సంతృప్తే ప్రధానం : రాజాబాబు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

స్పందన అర్జీదారుల సంతృప్తే ప్రధానమని వారికి సావధానంగా సమాధానం చెప్పి సంతృప్తి పరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సూచించారు సోమవారం నగరంలోని కలెక్టరేట్ స్పందన మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ అపరాధిత సింగ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శివ నారాయణ రెడ్డి, ఆర్డీవో ఐ.కిషోర్‌తో కలిసి స్పందనలో ప్రజల నుండి స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కరించేలా జిల్లా అధికార యంత్రాంగం యావత్తు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ జ్యోతిబసు, డ్వామా, ఆర్‌డిఎ పీడీలు జీవీ సూర్యనారాయణ పిఎస్ ఆర్ ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ చంద్రయ్య, డిపిఒ నాగేశ్వర్ నాయక్, సర్వే భూ రికార్డుల ఏడి గోపాల్ , సిపిఓ వై శ్రీలత, జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి విజయభారతి, మూడా విసి రాజలక్ష్మి, డీఎంహెచ్వో డాక్టర్ గీతాబాయి, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఇందిరా దేవి, డిఇఓ తహేరా సుల్తానా, ఎల్ డి ఎం సాయిరాం, ఐసిడిఎస్ పిడీ సువర్ణ , పంచాయతీ రాజ్ ఎస్ఈ రమణ రావు, రిజిస్ట్రార్ ఉపేంద్ర రావు, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో ప్రయాణీకులకు మెరుగైన సేవలు

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం విమానాశ్రయం వెలుపల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన క్యాంటీన్‌ని ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ ఎం.లక్ష్మీకాంతరెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విమానాశ్రయం నుండి వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులకు స్వాగతం పలికేందుకు వచ్చే వారితో



ప్రారంభిస్తున్న ఎం.లక్ష్మీకాంతరెడ్డి

పాటు గన్నవరం నుండి వెళ్లే ప్రయాణికులు రెండు గంటల ముందు బోర్డింగ్ పాస్ కోసం ముందు రావాల్సి ఉంది. విమానం ఎక్కించేందుకు వచ్చిన ప్రయాణికుల బంధువులు విమానం వెళ్లే వరకు సుమారు రెండు గంటల సమయం విమానాశ్రయం వెలుపల వేచి ఉండే సమయంలో అల్పాహారం కోసం ఇబ్బందులు పడే వాళ్ళని తెలిపారు. అలాంటి ఇబ్బందులు పడకుండా సోమవారం నుండి ఏరో రెస్టారెంట్ అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ప్రయాణికులతో వారి బంధువులు అల్పాహారం కోసం పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా ఈ క్యాంటీన్ ఏర్పాటు చేశామన్నారు. ఉదయం అన్ని రకాల టిఫిన్లతో పాటు మధ్యాహ్నం భోజనం ఉంటుందని ఏరో రెస్టారెంట్ నిర్వాహకుడు లక్ష్మీజి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ పోలీస్ అధికారులు, ఎయిర్ పోర్ట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం ఆచరణీయం

ప్రజాశక్తి-పెదపారుపూడి

ఏసుక్రీస్తు చూపిన మార్గం ఆచరణీయమనీ, అందరూ సన్మార్గంలో పయనించాలని డివిజనల్ కమాండర్ ఇంటి ఎబినేజర్



మాట్లాడుతున్న ఎబినేజర్

కోరారు. మండల కేంద్రమైన పెదపారుపూడి రక్షణ సైన్యం దేవాలయంలో కోత పండుగలో భాగంగా ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎబినేజర్ మాట్లాడుతూ కోత పండుగను ప్రథమ ఫలాల పండుగ అని కూడా అంటారన్నారు. సంఘస్తులు ప్రథమ ఫలాలను చర్చిలోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి వాసి బెనర్జీ, జయప్రద, నవ్య, సంఘ పెద్దలు దగాని జోసఫ్, నత్తా భూషణ్ కుమార్, భాస్కరరావు, గుమ్మడి ఏసు, సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు

హరీష్‌రావు మృతికి సంతాపం

ప్రజాశక్తి-బంటుమిల్లి

బంటుమిల్లి మండలం కంచడం పంచాయతీ బోడగుంట గ్రామంలో వాలంటీర్ ఎద్దు హరీష్‌రావు మృతిచెందారు. ఆయన చిత్రపటానికి బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చిన్న బాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



నివాళులర్పిస్తున్న ఎంపిపి

వాటర్ ట్యాంకర్ బహూకరణ

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

బాపులపాడు మండలం పెరికీడు గ్రామానికి చెందిన ఈర్ల చిన్నారావు విశాఖపట్నంలో స్థిరపడ్డారు. చిన్నారావు తన తల్లిదండ్రులు ఈర్ల వెంకటరత్నం, సీతారావమ్మ జ్ఞాపకార్థం పెరికీడు పంచాయతీకి రూ.3 లక్షలు విలువచేసే వాటర్ ట్యాంకర్ ను సోమవారం



చిన్నారావును సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

సర్పంచ్ పల్లపోతు జాన్ ప్రకాష్, సెక్రటరీ దీప్తికి అందజేశారు. అనంతరం పండు నాగార్జున,నక్కా పవన్, తవ్వా మూర్తి, నక్కా బాబు దాత చిన్నారావును సత్కరించారు . సర్పంచ్ జాన్ ప్రకాష్ మాట్లాడుతూ రూ.3 లక్షల విలువగల వాటరు ట్యాంకర్ ను పంచాయితి కి అందచేసిన చిన్నారావు కు గ్రామస్తుల తరపున అభినందనలు తెలిపారు . ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జి దీవెన కుమార్ ,వెలగపల్లి ప్రదీప్ , ప్రత్తిపాటి జోగేశ్వరరావు , బొడ్డు రంగబాబు , తాడి శ్రీనువాసురావు , ఈర్ల వేణు , దుప్పల శ్రీను , నీలాద్రి , బూరెల రంగారావు విశాఖపట్నం వాస్తవ్యులు కష్ణ , కోటే రాజు , బొచ్చా సురేష్ , పైడి రాజు, ప్రత్తిపాటి ఆంధోను , కొత్తూరు భలేస్వామి , కొత్తూరు నాగరాజు తదతరులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న టిడిపి నాయకులు

బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి-కోడూరు

అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఆఫ్లైన్లో తోలిన ధాన్యాన్ని ఆన్లైన్ చేయాలని కోడూరు మండల టిడిపి నేతలు తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా పండిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేస్తామని చెప్పిన వైసీపీ ప్రభుత్వం నేడు రైతుల వద్ద ధాన్యాన్ని ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ సమస్యపై అనేకసార్లు విన్నతి పత్రాలు అందించినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు. ఆఫ్లైన్లో తోలిన ధాన్యాన్ని ఆన్లైన్ చేయకుండా మిల్లర్లనే కొనుగోలు చేయమని ప్రభుత్వం ఒత్తిడి చేస్తోందన్నారు. ఈసాకుతో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కాకుండా తక్కువ ధరకే కొనుగోలు చేసేందుకు మిల్లర్లు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దాని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆఫ్లైన్లో కొన్న ధాన్యాన్ని ఆన్లైన్ చేయాలని, డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయాలని, పంట కాలువల మరమ్మతులు చేపట్టాలని, అవుట్ పాల్స్ స్లూయిస్ పునర్నిర్మాణ పనులు వెంటనే చేపట్టి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయండి : నాగిరెడ్డి

ప్రజాశక్తి-పెదపారుపూడి

ఇంటి నిర్మాణాలను వేగవంతం చేయాలని ఇన్చార్జ్ ఎంపీడీవో ఎం.నాగిరెడ్డి కోరారు. మండలంలోని వెంట్రప్రగడ సచివాలయ ఆవరణలో లబ్ధిదారులు, వాలంటీర్లతో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వీలైనంత త్వరగా గృహ నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో ఎస్ వి రమణ రావు, హౌసింగ్ ఏఈ ఎస్.మల్లికార్జునరావు, ఏ పి ఎం వసంతరావు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాగిరెడ్డి



స్పందనలో 21 అర్జీలు

ప్రజాశక్తి - విజయవాడ : నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నిర్వహించిన స్పందనలో అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వచ్చిన అర్జీలను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుని సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి నగరపాలక సంస్థ కల్పిస్తున్న మౌలిక సదుపాయాల్లో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల అర్జీదారుల సంతృప్తే లక్ష్యంగా , సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కారం చూపాలన్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పందనలో 21 సమస్యలు ప్రజల నుండి వచ్చాయన్నారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, డ్రైనేజీ కాల్వల సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. ఈ స్పందనలో ప్రధానంగా ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 12 అర్జీలు, పట్టణ ప్రణాళిక విభాగం 4, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) 2, పబ్లిక్ హెల్త్ విభాగం 3 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి.సత్యవతి, చీఫ్ ఇంజినీర్ ఎం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి, సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి.ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ (రెవిన్యూ) డి.వెంకటలక్ష్మి, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యుసిడి) శకుంతల, ఏడిహెచ్ శ్రీనివాసు, మేనేజర్ బి.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. మూడు సర్కిల్ కార్యాలయాల్లో జరిగిన స్పందనల్లో రెండు అర్జీలు వచ్చాయి.



సిపి కార్యాలయ స్పందనలో 79 ఫిర్యాదులు

ప్రజాశక్తి - విజయవాడ

ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడానికి ఆయా స్టేషన్ల పరిధిలోని ఎస్‌హెచ్‌ఒలు చర్యలు తీసుకోవాలని రూరల్ డిసిపి వేజెండ్ల అజిత ఆదేశించారు. స్థానిక పోలీసు కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో విజయవాడ నగరంతోపాటు జిల్లావ్యాప్తంగా విచ్చేసిన బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు. డిసిపి నేరుగా బాధితులతో మాట్లాడటంతోపాటు నడవలేని వికలాంగులు, వద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి విచ్చేసిన అర్జీల పరిష్కారానికి త్వరగా చర్యలు తీసుకోవాలని జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలను డిసిపి ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుల్లో అత్యధికంగా నగదు లావాదేవీలకు సంబంధించినవి 24 ఉన్నాయి. అంతేగాక భార్యాభర్తలు, కుటుంబ కలహాలకు సంబంధించి 17, సివిల్ వివాదాలకు సంబంధించి ఎనిమిది, వివిధ మోసాలకు సంబంధించి ఐదు, ఇంటి అద్దెకు సంబంధించి మూడు, ఇతర చిన్న చిన్న వివాదాలు సమస్యలు, సంఘటనలకు సంబంధించి 22 ఫిర్యాదులు, మొత్తం 79 ఫిర్యాదులకు సంబంధించి అర్జీలను స్వీకరించారు.

పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత, ఆరోగ్యవంతమైన సమాజం కోసం పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు హెల్త్ అండ్ హైజీన్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గౌరవ్ జైన్ తెలిపారు. ప్రపంచ చేయి పరిశుభ్రతా దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు, నగరంలోని వివిధ ప్రాంతాలలోని వారికి పరిశుభ్రతపై అవగాహనా కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించినట్లు తెలిపారు. డెట్టాల్ బనేగా స్వస్త్ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నామని తెలియచేశారు. ప్రతి ఏటా విద్యార్థులకు, వివిధ ప్రాంతాలలోని ప్రజలకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

తోపుడుబండ్ల వ్యాపారులతో సిఐ సమావేశం

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో తోపుడు బండ్ల వ్యాపారులతో సీఐ సతీష్ సమావేశం ఏర్పాటు చేశారు. తోపుడు బండ్లు వ్యాపారస్తులు రోడ్లకు ఇరువైపులా బండ్లు పెట్టుకోకూడదని, వైఎస్ఆర్ ఫ్రూట్ మార్కెట్లో నగర పంచాయతీ వారు కేటాయించిన దుకాణాల్లో పండ్ల వ్యాపారస్తులు పూల వ్యాపారస్తులు వ్యాపారం చేసుకోవాలని అన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా తోపుడు బండ్లు రోడ్డుకు ఇరువైపుల పెడితే కఠిన చర్యలు తప్పవని సిఐ హెచ్చరించారు. సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ పలువురు చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

మంచినీటిని షెడ్యూల్ ప్రకారం సరఫరా చేయాలి

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ పట్టణ పరిధిలో మూడవ వార్డు సోమవారం మున్సిపల్ కమిషనర్ డాక్టర్. ఎస్ జయరాం పర్యటించారు. మంచినీటిని షెడ్యుల్ ప్రకారం సరఫరా అయ్యేలా చూడాలని, మంచినీరు సమస్య వున్నా వీధులలో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మంచినీటి కుళాయి ల వద్ద మంచినీరు పట్టి క్లోరిన్ టెస్ట్ నిర్వహించారు. వార్డులలో మంచినీరు వదిలే సమయపాలన రిజిష్టర్లను పరిశీలించారు.అనంతరం వార్డులో జరుగుచున్నపారిశుద్ధ్య పనులలో భాగంగా వార్డులోని వీధులలో అంతర్గత రోడ్లు బ్రషింగ్ చేయించాలని సూచించారు. రోడ్ల, డ్రెయిన్లు లలో చెత్త పడకుండా చెత్త సేకరణ జరిగేల చూడాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా3,4 వార్డులను కలుపుతూ నిర్మించిన కాలవను పరిశీలించారు. ఈ కార్యక్రమములో వార్డు కౌన్సిలర్ షేక్ ఖాలిక్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రహదారిని విస్తరించాలని స్పందనలో వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో కొండపల్లి పట్టణంలోని కొండపల్లి ప్రధాన రహదారిని విస్తరించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని అలాగే ఈ విద్యాసంవత్సరం నుండి కొండపల్లి మరియు మూలపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో జూనియర్ కళాశాలల తరగతులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ఎన్‌టిఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ మరియు ఇబ్రహీంపట్నం మండలంలో ఇప్పటివరకు ఎటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాల కానీ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలు లేకపోవడం వలన స్థానికంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

ఎంపిఎ ఫోర్త్ సెమ్ థియరీ పరీక్ష

ప్రజాశక్తి- మొవ్వ : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠంలో ఎంపిఎ విద్యార్థులకు నాల్గో సెమిస్టర్ థియరీ పరీక్ష సోమవారం ఉదయం జరిగింది. విద్యార్థులు రస పరిశీలన అంశంలో పరీక్ష రాశారు. 18 మంది విద్యార్థిని విద్యార్థులు థియరీ పరీక్షకు హాజరయ్యారు. డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి చీఫ్ ఎగ్జామినర్‌గా వై.శ్రీనివాసులు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. ఫోర్త్ సెమిస్టర్ విద్యార్థులకు మళ్లీ పదో తేదీన సంగీతం అంశంలో పరీక్షలు ఉన్నాయి.

అధికారులు సమర్థవంతంగా పనిచేయాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు

అధికారులు సమన్వయంతో పనిచేసి మంచి గుర్తింపు పొందాలని ఉంగుటూరు ఎంపిడిఒ జి.ఎస్.వి శేషగిరిరావు, తహశీల్దారు డి.వనజాక్షి కోరారు. ఎంపిడిఒ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులతో స్పందన అర్జీలు, ఎస్.డి.జి సర్వే, ఆయుష్మాన్ భారత్ కార్డు జనరేషన్, సచివాలయ సిబ్బంది రికార్డులు నిర్వహణ, జగనన్న హౌసింగ్ లే అవుట్‌లో మౌలిక సదుపాయాలు, స్వామిత్ర సర్వేపై సోమవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎం.అమీర్ బాష, ఇఒ (పి.ఆర్ అండ్ ఆర్‌డి ఎం.సురేష్ ఎ.ఇ హౌసింగ్ పాల్గొనారు.

మొదటి పేజీ తరువాయి

వర్షం బాధిత రైతులను ఆదుకుంటాం

లక్ష్మీ షా, పామర్రు శాసనసభ్యులు కైలే అనీల్ కుమార్ తోట్లవల్లూరు మండలం వల్లూరుపాలెం, బద్రిరాజుపాలెం గ్రామాల్లో ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న, పసుపు పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు మొక్కజొన్న, పసుపు పంటకు ఎక్కువ మొత్తంలో నష్టం వాటిల్లిందని, క్షేత్రస్థాయిలో పరిశీలించిన ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామన్నారు. నాణ్యమైన పంటతోపాటు దెబ్బతిన్న పంట కొనుగోలుకు తగిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే మొక్కజొన్న పంట నిమిత్తం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, త్వరలో పసుపు పంటను సైతం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పారు. జిల్లా ప్రత్యేకాధికారి డాక్టర్ లక్ష్మీ షా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తూ పంట నష్టం వివరాలను పరిశీలిస్తున్నామన్నారు. ఇందులో పసుపు, మొక్కజొన్న, అటు పంట కోయకుండా ఉన్న పంటతో పాటు నూర్పిళ్లు చేపట్టిన పంటకు కూడా నష్టం జరిగినట్లు తమ పరిశీలనలో గమనించామని పేర్కొన్నారు. నష్టం జరిగిన పంటకు ఇప్పటికే ఎన్యుమరేషన్ చేశారన్నారు. వర్షాలకు ముందుగా నూర్పిళ్లు చేపట్టి నష్టపోయిన పంటకు ఎన్యుమారేషన్ చేసిన తర్వాత నిపుణులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నష్టపోయిన రైతుకు గిట్టుబాటు ధర కల్పించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ మాట్లాడుతూ ఈనెలలో కురిసిన అకాల వర్షాలతో రైతులకు తీరని నష్టాన్ని కలిగించడం ఎంతో దురదృష్టకరమన్నారు. జగన్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని, రైతులు ఏ దశలోనూ ఇబ్బందులు పడకుండా ఇప్పటికే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పసుపు, మొక్కజొన్న పంటల నష్టంపై అధికారులు సమర్పించిన నివేదిక ఆధారంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి ఒక్క రైతుకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ భారతి, ఉద్యాన శాఖ ఏడీ జ్యోతి, మార్క్ ఫెడ్ ఏడీ పి.మురళీ కిషోర్, తోట్లవల్లూరు ఎంపిడిఓ సువర్ణలత, తహసీల్దారు కట్టా వెంకటశివయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

సమస్యలకు పరిష్కారం చూపండి

సంబంధింన 3 అర్జీలు, హౌసింగ్ 3, సాంఘీక సంక్షేమం 2, విభిన్నప్రతిభావంతుల సంక్షేమం 2, గనులు 2, సిల్క్ డెవలప్‌మెంట్ 2, విద్యుత్ శాఖ 2, జలవనరులు 2, డ్వామా 2, హెల్త్ 1, మైనార్టీ 1, ఆర్అండ్ బి 1, ఆర్‌డబ్ల్యుఎస్ 1, బిసి వెల్ఫేర్ 1, సర్వే 1, అటవీ శాఖ 1, విద్యా శాఖ 1, మత్స్య శాఖ 1, రిజిస్ట్రర్ అండ్ స్టాంప్స్ 1, పౌర సరఫరాలు 1 ఆర్జీలు నమోదయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిఆర్‌డిఏ పీడి కె.శ్రీనివాస్, డిఎస్‌వో పి కోమలి పద్మ, డ్వామ పిడి జె. సునీత, ఐసిడిఎస్ పీడి జి. ఉమాదేవి, డియంహెచ్‌వో డా.యం. సుహాసిని, హౌసింగ్ పిడి రజినీ కుమారి, పశుసంర్ధక శాఖ జెడి కె. విద్యాసాగర్, జిల్లా సర్వే అధికారి కె.సూర్యారావు, డిసివో సిహెచ్ శైలజ, గ్రామ వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి కె. అనురాధ, ఉద్యాన శాఖ జిల్లా అధికారి బాలాజీ కుమార్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎస్.నాగమణమ్మ, మార్కెటింగ్ ఏడి కిశోర్, జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ అధికారి డాక్టర్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థి సుమన్‌కు మేయర్ సత్కారం

రాయన భాగ్యలక్ష్మిని కలిశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఇంకా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కషి చేయాలని ఆకాంక్షించారు. సుమన్‌కు శాలువా కప్పి సత్కరించి అభినందించారు.

నేడు టిడిపి సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయం ప్రారంభం : బొండా ఉమ

ప్రజాశక్తి - విజయవాడ

మొగల్రాజుపురంలోని మాజీ ఎంఎల్ఎ బొండా ఉమ ఇంటివద్ద నుండి సింగ్ నగర్ అమెరికన్ హాస్పిటల్ రోడ్‌లో గల స్మైల్ హాస్పటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించనున్నారు. ఈసందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు గారు ఏ లక్ష్యాలతో అయితే తెలుగుదేశం పార్టీని స్థాపించారో ఆ లక్ష్యాలను పరిపూర్తి చేయటానికి మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నిరంతర శ్రమ చేస్తు, అభివద్ధి సంక్షేమం ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా పనిచేస్తున్న నేపథ్యంలో వారి ఆశలను నెరవేర్చేందుకు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సొంత కార్యాలయాన్ని ప్రజా సమస్యల పరిష్కార వేదికగా అధికారంలో ఉన్న, లేకున్నా ముందుకు సాగించేందుకు ఏర్పాటు చేస్తున్నామని, దానికి ఈనెల 9వ తేదీ ఉదయం కార్యాలయాన్ని ప్రారంభించనున్నామని తెలిపారు. దీనికి ముఖ్యఅతిధులుగా టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చం నాయుడు విచ్చేసి ప్రారంభిస్తున్నారని తెలిపారు.

సిఎం పర్యటనకు ఏర్పాట్లు : కొడాలి

ప్రజాశక్తి - గుడివాడ

ఈనెల 19న గుడివాడ, 22న మచిలీపట్నంలో సీఎం జగన్ పర్యటన ఉంటుందని గుడివాడ ఎంఎల్ఎ, మాజీ మంత్రి కొడాలి నాని తెలిపారు. వాతావరణం అనుకూలిస్తే సీఎం పర్యటన అవంతరాలు లేకుండా నిర్వహిస్తామన్నారు. టీడీపీ హయంలో నామమాత్రంగా 12వందల ఫ్లాట్ల నిర్మాణం చేశారని, వైసీపీ పాలనలో 9వేల ఫ్లాట్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. రూ.900 కోట్లతో పూర్తిస్థాయి మౌలిక వసతులతో టిడ్కో లేఅవుట్ అభివద్ధి చేసినట్లు తెలిపారు. లబ్ధిదారుల తరపున సీఎం జగన్‌కు కొడాలి కతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభం

జిల్లావ్యాప్తంగా ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు

ప్రజాశక్తి-యంత్రాంగం

కృష్ణాజిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతున్నాయి. విద్యార్థినీ విద్యార్థులు పెద్దఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొని శిక్షణలు పొందుతన్నారు.

అవనిగడ్డ : స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. శిబిరాన్ని ఎంపీపీ తుంగల సుమతీదేవి, గ్రామ సర్పంచ్ గోరుముచ్చు ఉమా ప్రారంభించారు. పుస్తక ప్రదర్శన, పుస్తక పఠనం, నృత్య ప్రదర్శనలు, కథలు చెప్పడం లాంటి అంశాలను విద్యార్థులకు నేర్పించారు. ఉపాధ్యాయులు వి.పద్మావతి, ఎన్.మాధవి పాల్గొని విద్యార్థులకు పలు


అవనిగడ్డలో


గుడివాడలో

అంశాలను నేర్పించారు. కార్యక్రమాలను గ్రంథాలయ అధికారి జే.ప్రభుదాస్ పర్యవేక్షించారు. **గుడ్లవల్లేరు :** స్థానిక గ్రంథాలయంలో పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరమును సోమవారం ప్రారంభించినట్లు గ్రంథాలయ అధికారిని టీ వాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ చేపట్టిన వేసవిజ్ఞాన శిబిరం లో భాగంగా ఈనెల ఎనిమిదో తేదీ నుండి జూన్ 11వ తేదీ వరకు జరిగే ఈ శిబిరంలో కథలు వినటం, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు, పెద్దలనుంచి విన్న సముద్రత కథలు చెప్పుట, చిత్రలేఖనం, పేపర్ ఆర్ట్, వంటి సృజనాత్మక కార్యక్రమాలు ప్రతిరోజూ నిర్వహిస్తామన్నారు. **ఉయ్యూరు :** రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని స్థానిక ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో సోమవారం ప్రారంభమయ్యాయి. సోమవారం నుండి జూన్ 11 వ తారీకు వరకు ఈ శిక్షణ శిబిరం కొనసాగుతుందని గ్రంథాలయ శాఖ అధికారి రమణి తెలిపారు. విద్యార్థులకు ఇస్తున్న వేసవి సెలవుల్లో సద్వినియోగం చేసుకొనుటకు ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయ శాఖ వారి ఆధీనంలో ఉన్న అన్ని గ్రంథాలయాలలో పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలను నిర్వహించాలని తలపెట్టిన సందర్భంగా ఉయ్యూరు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరమును స్థానిక వార్డు కౌన్సిలర్ కోరాడ వెంకటలక్ష్మి, శివాలయం చైర్మన్ కుటుంబ రాజు,ళిత ఐక్యవేదిక వ్యవస్థాపకులు పినమాల ననాగ కుమార్ సమక్షంలో ప్రారంభించారు. దళిత ఐక్యవేదిక వ్యవస్థాపకులు పినమాల నాగ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠకులు సింహాచలం, అధ్యాపకులు మహంకాళి పవన్ ఫణి కుమార్, గ్రంథాలయ సిబ్బంది స్రవంతి సోనీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** గ్రంథాలయాలు కదిలే దేవాలయాలని వేసవికాలంలో గ్రంథాలయాలను విద్యార్థుల ఉపయోగించుకోవాలని అగినపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరాజ్యలక్ష్మి కోరారు. పమిడిముక్కల మండలంలోని అగినపర్రు, గురజాడ, కపిలేశ్వరపురం, మేడూరు, కపిలేశ్వరపురం, పెనుమత్స గ్రంథాలయాల్లో ఈ శిక్షణా శిబిరాలు ప్రారంభమయ్యాయి. ప్రతిరోజూ ఉదయం 8 నుండి 12 గంటల వరకూ శిక్షణ కొనసాగుతుందన్నారు. చిత్రలేఖనం, ముగ్గులు పోటీలు, ఇంగ్లీష్, తెలుగు పదాలు నేర్పుతున్నామన్నారు. మహాభారత, రామాయణ కథలు, జాతిపిత మహాత్మా గాంధీ, నెహ్రూ, బిఆర్ అంబేద్కర్ లాంటి వారి జీవిత చరిత్రలను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బా లావణ్య, శ్రీనివాసరావు, సుబ్బయ్య, అగినపర్రు ఉపాధ్యాయులు వేణు మాస్టర్ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** గ్రంథాలయ సంస్థ అధ్వర్యంలో నిర్వహించే వేసవి శిక్షణ తరగతులను వినియోగించుకోవాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ టి.వి రంగారావు అన్నారు. సోమవారం స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమశ్రేణి శాఖ గ్రంథాలయంలో బాలలకు ఏర్పాటు చేసిన వేసి శిక్షణ శిభిరాన్ని అయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుభాషా వికాస పరిషత్ సమన్వకర్త డి.ఆర్.బి ప్రసాద్, కమిటి సభ్యులు అవిర్నేని వెంకటేశ్వరరావు, సిబ్బంది టి.ప్రవల్లిక, వి.సునిత, తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకుని మరింత పరిజ్ఞానం పెంపొందించుకోవాలని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నర్రా సీతారామారావు కోరారు. స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని రిటైర్డ్ అధ్యాపకులు గన్నే వెంకట్రావు, కమిటీ సభ్యులు చిమట రామారావుతో కలసి సో వ ం ఎా ం ం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీతారామారావు మాట్లాడుతూ వేసవి సెలవులలో కాలక్షేపం చేస్తూ సమయాన్ని వథా చేసుకోకుండా పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలన్నారు. మనిషి దగ్గర నుంచి దోచుకోలేనిది చదువు ఒక్కటేనని వివరించారు. విలువైన వేలాది పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కథలు, కథనాలు, సృజనాత్మకత కృత్యాలు తెలిపే పుస్తకాలను అధ్యయనం చేయాలన్నారు. గ్రంథాలయ ఇన్చార్జి దొండపాటి బాబూరావు, రామచంద్రరాజు, బీడీసీ పరిమి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


గుడ్లవల్లేరులో


ఉయ్యూరులో


గన్నవరంలో


పమిడిముక్కలో

వేసవిలో పశువులను సంరక్షించండి

పెదపారుపూడి పశువైద్యులు డాక్టర్ జయంత్

ప్రజాశక్తి-పెదపారుపూడి

వేసవికాలంలో ఎండలు పెరుగుతున్న తరుణంలో పాడి పశువుల రక్షణకు చర్యలు తీసుకోవాలని పెదపారుపూడి పశు వైద్యులు డాక్టర్ హెచ్ జయంత్ కోరారు. ఆయన ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. పశువులకు పచ్చ మేత అవసరమైనందున ఎ క ్ క వ గా అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. ఎండ సమయంలో బయట మేతకు వదలకుండా ఉదయం సాయంత్రం మాత్రమే సమయం చూసుకుని మేతకు వదలాలని సూచించారు. పశువులతో పాటు కోళ్లలో వచ్చే రోగాలకు టీకాలు వేయించుకోవాలని సూచించారు. గొర్రెలు, మేకలు పెంపకం దారులు కొన్ని విషపూరితమైన మొక్కలు, పురుగు మందులు పిచికారీ చేసిన గడ్డికి దూరంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని పశుపోషకులను ఆయన కోరారు. పశువులకు ఎలాంటి సమస్య వచ్చిన వెంటనే పశువైద్యులకు సమాచారం ఇచ్చి వైద్య సహాయం పొందాలని డాక్టర్ జయంత్ పశుపోషకులకు సూచించారు. వేసవికాలం సందర్భంగా సీజనల్గా కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. పశువులు, జీవాల పెంపకందారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.



మందపాకల ఆస్పత్రిలో విలీనం చేయొద్దని వినతి

ప్రజాశక్తి-కోడూరు

కోడూరు మండల పరిధిలోని మాచవరం గ్రామాన్ని కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మందపాకల ప్రభుత్వాసుపత్రిలోకి కలపడాన్ని తక్షణమే అధికారులు విరమించుకోవాలని ఆ గ్రామస్తులు కూరాకుల చంద్రశేఖరరావు, కూరకుల శివయ్యలు సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా తహశీల్దార్ ఎస్కే లతీఫ్ పాషా, ఎంపిడిఒ ఆకుల పాండురంగారావు, కోడూరు ప్రభుత్వ వైద్యశాల వైద్య అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కూరాకుల చంద్రశేఖర రావు మాట్లాడుతూ సుమారు 2000 మంది జనాభా గల మాచవరం గ్రామాన్ని 9 కిలోమీటర్ల దూరంలోని కోడూరు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో వైద్యం చేయించుకుంటున్నామని, ఇప్పటికే 9 కిలోమీటర్లు రావడం రోగులకు కష్టంగా మారినప్పటికీ, ఎంతోకాలంగా అలవాటు పడి ఉన్నామని ఆయన తెలిపారు. నూతనంగా తమ గ్రామాన్ని మందపాకల ఆరోగ్య కేంద్రానికి లింక్ చేస్తున్నారని తెలిసిందన్నారు. మందపాకల ప్రభుత్వాసుపత్రికి మారిస్తే వైద్యం కోసం 16 కిలోమీటర్ల వెళ్లాల్సివుంటుందని వివరించారు. అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి మాచవరం గ్రామం కేవలం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నందున, అవసరమైతే ఆ ఆసుపత్రికి లింకు చేయాలని, లేనిపక్షంలో యథా స్థానాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. వీరి వెంట స్థానికులు కూరకుల శివయ్య తదితరులు పాల్గొన్నారు.


తహశీల్దార్ ఎస్కె లతీఫ్‌పాషాకు వినతిపత్రాన్ని అందజేస్తున్న గ్రామస్తులు

'పది' విద్యార్థులకు అభినందన

ప్రజాశక్తి-గన్నవరం

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉంగుటూరు శ్రీజయరామ విజ్ఞాన విహారం విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపాల్ సావిత్రి తెలిపారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ ఫలితాల్లో కొట్నాని నిఖిత 566/600, అంగడాల దివ్య 547/600, బంకురు మేఘన (527/600)మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సావిత్రి చెప్పారు. మొత్తం 13 మంది విద్యార్థులు హాజరుకాగా ఆరుగురు విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన శ్రీజయరామ విజ్ఞాన విహార విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సావిత్రి, ఉపప్రధానోపాధ్యాయులు గుండె నాగేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం స్కూల్ యాజమాన్యం ప్రత్యేక అభినందించారు. అధ్యాపక సిబ్బంది చక్కటి విద్యా ప్రణాళికతో విద్యా బోధన చేయటం ద్వారా మంచి ఫలితాలు సాధించినట్లు చెప్పారు.

దుర్గగుడిలో శ్రీసంకట హరగణపతి హోమం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మ దేవస్థానం రాజగోపురం వద్ద ఉన్న లక్ష్మీ గణపతి స్వామి వారి మందిరం యాగశాల ప్రాంగణంలో సోమవారం శ్రీ సంకట హర గణపతి హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సంకట హర చతుర్థి సందర్భంగా సోమవారం ఉదయం 8.00 గంటలకు చిన్న రాజగోపురం వద్ద ఉన్న లక్ష్మీ గణపతి స్వామి వారి మందిరం వద్ద యాగశాల ప్రాంగణం వద్ద ఆలయ వైదిక సిబ్బందిచే గణపతి స్వామి వారికి అభిషేకం, పూజ మరియు గణపతి మంత్రం హవనము (హోమం) ను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వాహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ, ట్రస్ట్ బోర్డు సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, కేసరి నాగమణి, కార్యనిర్వాహక ఇంజినీరు కె.వి.ఎస్ కోటేశ్వరరావు, స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి దర్శనార్థం విచ్చేసిన భక్తులు హోమంను తిలకించారు.

టెన్త్‌లో బెజవాడ రాజారావు హైస్కూల్ విద్యార్థుల సత్తా



మోగిరాజ్





హర్షిత్

ప్రజాశక్తి-భవానీపురం : పదో తరగతి పరీక్షా ఫలితాలలో విద్యాధరపురం అరవింద వీధిలో గల బెజవాడ రాజారావు హైస్కూల్ విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. మొత్తం 46 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందులో 36 మంది మంది ఉత్తీర్ణతతో 78 శాతం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మైలవరపు యోగిరాజ్ 600 గాను 571 మార్కులతో పాఠశాల ప్రథమ స్థానంలో నిలవగా, జి, బేబి శ్రీ వైష్ణవి 551 ద్వితీయ స్థానం, టి. హర్షిత్ తృతీయ స్థానం సంపాదించాడు. 500 పైగా మార్కులు తొమ్మిదిమంది విద్యార్థులు, ఫస్ట్‌క్లాసులు 31, సెకండ్ క్లాసులో ఐదు మంది ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. సబ్జెక్టుల వారీగా హిందీ మరియు ఇంగ్లీష్‌లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మ్యాథ్స్‌లో గోళ్ళ బేబి శ్రీ వైష్ణవికి 100కు 100 మార్కులు సాధించటం తమ పాఠశాలకు గర్వకారణంగా ఉందన్నారు. ఉపాధ్యాయుల కృషితో మంచి ఉత్తీర్ణతా శాతం సాధించటం పట్ల వారిని ప్రశంసించారు. తమకు సహకారం అందిస్తున్న తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ బెజవాడ రాజారావు కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-మైలవరం : స్థానిక లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రకతి క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం పర్యావరణ పరిరక్షణపై ఎల్బీఆర్సి కళాశాలలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి శివ హరి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణం కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శీలం ఉమామహేశ్వర్ రెడ్డి, ప్రకతి క్లబ్ కోఆర్డినేటర్స్ వి.భాగ్యలక్ష్మి, విద్యార్థులు, పాల్గొన్నారు.

సామాజిక సేవలు అందించండి

- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రపంచ వ్యాప్తంగా సామాజిక సేవలు అధ్యుడైన జాన్ హెన్రీడూన్ హాంట్‌ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ యస్ డిల్లీరావు కోరారు. ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లోని పింగళివెంకయ్య సమావేశ మందిరంనందు నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ముఖ్య అతిథిగా హాజరై అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీడూన్ హాంట్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీడూన్ హాంట్ 300 సంవత్సరాల క్రితమే సామాజిక సేవలకు శ్రీకారం చుట్టారన్నారు. యుద్ధరంగంలో ప్రాణాలు కోల్పోయిన వారు కుటుంబాలను క్షతగాత్రులైయిన వారు దిక్కుతోచని పరిస్థితులను గమనించి సేవల చేసి ఆదుకోవాలన్న ఆలోచన జాన్ హెన్రీడూన్ హాంట్ మదిలో నేలకొందన్నారు. ఆయన ఆలోచనలకు కార్యరూపమై నేటి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అని అన్నారు. అప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా సంభవించిన విపత్తులు, ప్రకృతి వైపరిత్యాల సమయాలలో భాధితులను ఆదుకుని ఆసరా కల్పించడం, రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వ పరంగా పేదలకు ఆర్థిక చేయూతను అందించడం వంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పాత్ర మరువలేనిదన్నారు. అనంతరం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సొసైటీ వ్యవస్థాపకుడు జాన్ హెన్రీడూన్ హాంట్ జన్మదిన సందర్భంగా జిల్లా కలెక్టర్ డిల్లీరావు పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి వారికి హైజనిక్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షులు డా. జి సమరం, డిఆర్‌వో కె. మోహన్‌కుమార్, ఇండియన్ రెడ్‌క్రాస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డా. ఇళ్ల రవి, రెడ్‌క్రాస్ మేనేజిమెంట్ కమిటీ సభ్యులు డిఎస్‌బిఎస్ బాల సుబ్రామణ్యం, అసిస్టెంట్ మేనేజర్ పి. సునీత, వివిధ శాఖల అధికారులు, రెడ్‌క్రాస్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు కల్పించాలని వినతి



జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కోట కళ్యాణ్

ప్రజాశక్తి-విజయవాడ : విజయవాడ రూరల్ మండలం పైడూరుపాడు గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించలేదని తక్షణమే కూలీలకు పనులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ కోరారు. ఈ మేరకు వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలని జిల్లా కలెక్టరేట్‌లోని స్పందన కార్యక్రమంలో సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్‌కు కోటకళ్యాణ్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోట కళ్యాణ్ మాట్లాడుతూ.. గడుస్తున్న ఈ ఆర్థిక సంవత్సరంలో ఎన్‌టిఆర్ జిల్లాలోని ఆయా మండలాల్లో ఆరు వారాల నుంచి ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయని, కానీ పైడూరుపాడులో ఎటువంటి పనులు జరగడం లేదని అన్నారు. పనులు లేక , కుటుంబాలు గడవక ఆ గ్రామంలోని కూలీలు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని అన్నారు. వర్షాలు పడితే పనులు ఆగిపోయే పరిస్థితి ఉందని అన్నారు. గతంలో ఈ గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతి జరిగిందని ఎఫ్.ఎని సస్పెండ్ చేశామని అందుకే పనులు జరగడం లేదని సంబంధిత అధికారులు చెపుతున్నా... ఎఫ్ఏను, సీనియర్ మేట్నిని ఇప్పటికీ నియమించకుండా పనుల్లో జాప్యం జరుగుతుందని వెంటనే అధికారులు స్పందించి అవినీతి చేసిన వారిపైన తక్షణం చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేగాక డబ్బులు రికవరీ చేసి, పేదలకు ఇవ్వాలని కోరారు. తక్షణం ఎఫ్.ఏని నియమించి పనులు జరిగేటట్లు సంబంధిత అధికారులను ఆదేశించాలని జెసిని కోరారు. లేనట్లయితే కూలీలను కలుపుకొని ఆందోళన చేయాల్సి వస్తోందని పేర్కొన్నారు. నాయకులు రాంబాబు, వాణి ,పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విస్సంపల్లి నాగరాజు

17న ధర్నాని జయప్రదం చేయండి

విస్సన్నపేట : కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తోందని, దానిని విరమించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు విస్సంపల్లి నాగరాజు అన్నారు. విస్సన్నపేట మండలం మారెమండ గ్రామంలో ఉపాధి కూలీలు పనిచేసే ప్రాంతంలో ఆయన మాట్లాడుతూ ఉపాధికి బడ్జెట్లో నిధులు తగ్గించడమే కాకుండా. గతంలో కూలీలకు వచ్చే బెనిఫిట్స్ మొత్తాన్ని తగ్గించారన్నారు. వేసవిని దష్టిలో పెట్టుకొని కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. గతంలో సమ్మర్.అలవెన్స్ ఉండేదని అది కూడా లేకుండా చేశారని ఆయన అన్నారు. ఉపాధి కూలీల సమస్యలపై ఈనెల 17న జరిగే ధర్నాకు కూలీలు కదిలి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విస్సన్నపేట మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాసరావు సిఐటియు మండల కార్యదర్శి షేక్ బాషా ఉపాధి మెట్లు కూలీలు పాల్గొన్నారు

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

- జిల్లా విద్యాశాఖాధికారి రేణుక



ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర విద్యా శాఖలో ఎన్నో హెూదాలలో విధులు నిర్వహించి, అధికారుల మన్ననలు పొంది విజయవాడ డిప్యూటీ విద్యాశాఖ అధికారిగా పదోన్నతి సాధించిన కోట వెంకట నాగేంద్ర కుమార్ భవిష్యత్తులో మరింత ఉన్న స్థానం పొందాలని జిల్లా విద్యాశాఖ అధికారి సివి రేణుక, విద్యా శాఖలోని పలువురు ఉన్నతాధికారులు, సహెూద్యోగులు అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపుకు కషి చేయాలని అన్నారు. 1996లో ఉద్యోగ బాధ్యతలలో ప్రవేశించిన నాగేంద్ర కుమార్ అనంతరం ఎంతోమంది ఉన్నతాధికారుల నుంచి ఎన్నో ప్రశంసలు పొందారన్నారు. ఎంతో క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖలలో కెల్లా విద్యాశాఖలో బాధ్యతలు చాలా సున్నితంగా ఉంటాయ న్నారు. రాష్ట్రంలోని చిన్నారుల భవిష్యత్తు ఈ శాఖతో ముడిపడిఉందన్నారు. తన సహెూద్యోగులతో స్నేహభావంతో వ్యవహరించే ఇటువంటి ఉద్యోగులు చాలా అరుదుగా ఉంటారన్నారు.

ప్లాట్‌ఫాం 65 రెస్టారెంట్లో ప్రత్యేక కార్యక్రమాలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

మాతృ దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్లాట్‌ఫాం 65 రెస్టారెంట్‌లో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు రెస్టారెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సీతాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. బెంజిసర్కిల్ వద్ద గల రైలు థీమ్ రెస్టారెంట్ ప్లాట్‌ఫాం 65 నందు మే 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు మదర్స్ డే కాంటెస్ట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. మదర్స్‌డే పురస్కరించుకుని తల్లులతో వచ్చే కస్టమర్లకు ప్రత్యేక ఆఫర్లతో పాటు, బిల్లుపై 15 శాతం తగ్గింపు ఇస్తున్నామని తెలిపారు. అమ్మ మనకు చేసిన దానికి ఎంతో చేసినా రుణం తీరదని అన్నారు. అయితే మదర్స్ డే సందర్భంగా అమ్మతో ఆనందంగా గడిపేందుకు తాము వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ : మాచవరం పోలీస్ స్టేషన్ పరిదిలోని చైతన్యజూనియర్ కళాశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలపై సోమవారం అవగాహన కార్యక్రమం జరిగింది. పొక్సో యాక్ట్ , డైయల్ 100, 112, దిశ యాప్ ఉపయోగాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై దిశా పోలీసులు వివరించారు. ఎల్.హెచ్. ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం.మహిళకు సంబంధించిన నేరాలపై పోలీసు అధికారులు వివరించారు. రూరల్‌లోని చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుములగిరి గుట్ట, డిపి తండా, వివిధ ప్రదేశాలలో చేరువ వాహనం ద్వారా పోలీసు అధికారులు పలునేరాలు, వాటి నియంత్రణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై వివరించారు. చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏమిటీ, నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై చిన్న చిన్న వీడియోల రూపంలో ఎల్ఇడి స్క్రీన్ పై ప్రదర్శించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.